

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd: No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 318



విజయవాడ, గురువారం 24-2-1966 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 10 పైసలు

25వ తేదీకి సరిహద్దులనుండి భారత సేన ఉపసంహరణ పూర్తి

తాష్కెంట్ ఒప్పందం అమలుపై పార్లమెంటులో చవాన్ ప్రకటన

పాక్ అభిప్రాయం ఏమైనా, కాశ్మీర్‌లో రజాకార్ల సంఖ్య 1949 సాయికి తగ్గించక తప్పదని రక్షణమంత్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 :

భారత, పాకిస్తాన్ సరిహద్దునుండి భారతసేనలను ఉపసంహరించడం తాష్కెంట్ ఒప్పందంలోను, ఆతర్వాతి జరిగిన ఒప్పందాలలోను పేర్కొన్నట్లు యీ నెల 25 వ తేదీ నాటికి పూర్తికాగలదని నేడు పార్లమెంటు ఉభయ సభలలోను రక్షణమంత్రి శ్రీ చవాన్ ప్రకటించారు.

పాకిస్తాన్ ప్రభుత్వ ఉద్దేశాలు ఏమైనప్పటికీ, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని ముజాహిద్‌లు, రజాకార్లు లేదా సాయుధ అక్రమ ప్రవేశకుల సంఖ్య 1949 కరాచీ ఒప్పందాన్ని అనుసరించి సమితి సైనిక సరిహద్దుల ఒప్పందం అంగీకరించిన సైనిక శక్తి మేరకు ఉండాలని కూడ ఆయన చెప్పారు.

భారత, పాకిస్తాన్ సైనికాధికారులు యీ నెల 9, 10 తేదీలలో చేసికొన్న ఒప్పందంలో యీ విషయం స్పష్టంగా ఉన్నదన్నారు.

భారత, పాకిస్తాన్ సరిహద్దులలోని పరిస్థితిపై చవాన్ ప్రకటన చేస్తూ యిలా అన్నారు: "కాశ్మీర్ రాష్ట్రంలో ముజాహిద్‌ల, రజాకార్ల, లేదా సాయుధ అక్రమ ప్రవేశకులకు శిక్షణ యివ్వడాన్ని నిలిపివేయాలని పాకిస్తాన్‌కు భారతదేశం సూచించింది. యుద్ధ విరమణరేఖ పొడవునా సంఘర్షణలను నివారించడానికి, ఉద్రిక్తతను తగ్గించడానికి భారత సైన్యాధికారి పాకిస్తాన్ సైనికాధికారికి చేసిన అనేక సూచనలలో పై సూచన ఒకటి. ఈ సూచనలను గురించి ఉభయ దేశాలు చర్చిస్తాయి. ముజాహిద్‌లు, లేదా సాయుధ అక్రమ ప్రవేశకులకు శిక్షణ యిచ్చే విషయాన్ని తమ తమ ప్రభుత్వాలకు నివేదించడానికి ఉభయ దేశాల సైనికాధికారులు అంగీకరించారు.

"తాష్కెంట్ ఒప్పందంలోను, ఉభయ దేశాల సైనిక ప్రతినిధులు యిటీవల చేసికొన్న ఒప్పందాలలోను పేర్కొన్నట్లు, ఆగస్ట్ 5 వ తేదీనాటి స్థాయికి సైన్యాలను ఉపసంహరించే కార్యక్రమం యీ నెల 25వ తేదీకి పూర్తి అవుతుంది. కొన్ని ప్రాంతాలలో మినహా రక్షణ కట్టడాలన్నిటినీ నిర్మూలించడం జరిగింది. ముమురు మొదలైన కారణాలవల్ల ఆ ప్రాంతాలలోని మందుగుండు గనులను తొలగించడం కుదర లేదు. ఈ ప్రాంతాలను విస్పష్టంగా గుర్తించిన పటాలను పరస్పరం అందజేసికొనడం జరుగుతుంది.

తాష్కెంట్ ప్రకటన అనంతరం సంఘటనల సంఖ్య చాలా తక్కువని రక్షణ మంత్రి తెలియజేశారు. (రక్షణ ఉత్పత్తి మంత్రి శ్రీ తామస్ చెప్పిన దానినిబట్టి 208 సంఘటనలు జరిగాయి.)

బెంగాల్— అస్సాం— తూర్పు పాకిస్తాన్ సరిహద్దుల్లో తాష్కెంట్ ప్రకటన అనంతరం దాదాపుగా సంఘటన జరుగలేదు.

భారత పాకిస్తాన్ సైన్యాధిపతులు చేసుకొన్న ఒప్పందం వివరాలను కూడ శ్రీచవాన్ సభకు సమర్పించారు.

కాల్పుల విరమణ శాఖకు యిరువైపులా సంఘటనల నివారణకై అనేక చర్యలను భారత సైన్యాధిపతులు పాకిస్తాన్ సైన్యాధిపతికి సూచించారని రక్షణమంత్రి చెప్పారు.

ఈ సూచనలలో ముఖ్యమైంది జమ్మూ కాశ్మీరులో ముజాహిద్‌లకు, రజాకార్లకు, అక్రమ సాయుధులకుశిక్షణ యివ్వని వారిసంఖ్య పెంచాలనేది ఒకటి. ఈ సూచనను తమతమ ప్రభుత్వాలకు తెలియ జేయటానికి యిరు దేశాల సైన్యాధికారులు అంగీకరించారని రక్షణమంత్రి చెప్పారు.

నాల్గవ ప్రణాళికలో యీ కార్యక్రమం అమలు చేయటం ఆరంభం అవుతుందని, అయితే, పథకం ఎప్పటికి పూర్తి అవుతుందో చెప్పటం కష్టం అనీ, డా. రావు వివరించారు.

1964 లో ఉధృతంగా వరదలువచ్చిన మీదట యీ సంఘాన్ని నియమించారనీ, ఏటా వరదలవలన పాడయే పంట భూమి 2 లక్షలనుంచి 4 లక్షల ఎకరాలవరకు ఉంటుందని, నష్టం సుమారు 6 కోట్లు మొదలుకొని 12 కోట్లవరకు ఉంటుందని మంత్రి తెలియ చేశారు.

—:o:—

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: అర్థికసరిస్థితిపై నివేదికను కేంద్ర అర్థికమంత్రి శ్రీ చింతామణి చౌధురి రేపు లోకసభకు సమర్పిస్తారు.

దేశంలోని క్లిష్ట అర్థిక పరిస్థితిని, ప్రభుత్వం తలపెట్టిన చర్యలను ఆయన ఆ నివేదికలో వివరిస్తారు.



సుకర్నో భవనంపై 50 వేల మంది విద్యార్థుల దాడి

కాల్పులలో ఇద్దరి మృతి

జకార్తా, ఫిబ్రవరి 23 : కమ్యూనిస్టు వ్యతిరేకులయిన 50 వేల మంది విద్యార్థులు నేడు అధ్యక్షుడు సుకర్నో నివాస భవనమైన మెర్దేకా భవనంపై దాడిచేసి, ప్రక్కనే వున్న ఇండోనీసియా ప్రభుత్వ సచివాలయాన్ని లూటీ చేశారు. అధ్యక్షుని అంగరక్షకులు కాల్పులు జరపడంతో కనీసం ఇద్దరు విద్యార్థులు మరణించారు.

రెండురోజుల క్రితం ఏర్పాటయిన కొత్త మంత్రివర్గం రాజీనామా చేయాలని విద్యార్థులు ఒత్తిడిచేశారు. రక్షణమంత్రి, సాయుధ దళాల ప్రధానాధికారి జనరల్ నసూతియన్‌ను పదవీచ్యుతిని కావించినందుకు వారు నిరసన తెలిపారు.

బొంబాయి, ఫిబ్రవరి 23 : బొంబాయి రేవులో ఉన్న జనాషా అనే నౌకలో నేడు పెద్ద అగ్నిప్రమాదం సంభవించింది. నేటి అర్థరాత్రివరకుకూడా మంటలను ఆర్పడానికి 80 మంది అగ్నిమాపకదళం సభ్యులు ప్రయత్నిస్తూనే ఉన్నారు.

భారత-పాక్ నడుమ్య సుస్థిర శాంతిసాధన

అయూబ్‌ఖాన్‌కు శ్రీమతి ఇందిర సందేశం: మార్చితొలివారంలో మంత్రివర్గ స్థాయి సమావేశం

కరాచీ, ఫిబ్రవరి 23 : మార్చి మొదటి వారంలో మంత్రివర్గ స్థాయిసమావేశం జరగాలని పాకిస్తాన్‌కు భారత్ సూచించినదని భారత్ హైకమిషనర్ శ్రీ కేవల్‌సింగ్ నేడిక్కడ వెల్లడించారు

భారతప్రభుత్వంతో సంప్రదింపులు జరిపిన అనంతరము నిన్నరాత్రి న్యూఢిల్లీనుంచి తిరిగి వచ్చిన శ్రీ కేవల్‌సింగ్ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీనుంచి తెచ్చిన ఒక సందేశాన్ని ఆయూబ్‌ఖాన్ అందజేశారు.

ఉభయదేశాల మధ్య శాంతి, సత్సంబంధాలపట్ల వాంఛను ఈ సందేశం వ్యక్తం చేసిందని శ్రీ కేవల్‌సింగ్ తెలిపారు.

ఉభయదేశాలమధ్య సుస్థిర శాంతి, సమస్యల పరిష్కారానికి పాకిస్తాన్ అధ్యక్షుడు చిత్తశుద్ధితో వాంఛిస్తున్నట్టు ఆయనతో సమావేశానంతరము శ్రీ సింగ్ తెలిపారు.

రావల్పిండిలో జరుపతలపెట్టిన ఈ మంత్రివర్గస్థాయి సమావేశానికి ఇంకా అజెండా నిర్ణయించడం జరుగలేదని, అయితే రాగల కొద్దిరోజులలో ఇది తయారు కావచ్చునని ఆయన చెప్పారు.

భారత్—పాకిస్తాన్ మంత్రివర్గ స్థాయి సమావేశం బహుశా మార్చి ఒకటి, రెండు తేదీలలో జరగవచ్చు.

వచ్చే అసెంబ్లీలో సమగ్ర విద్యాబిల్లు

శాసనపరిషత్‌లో మంత్రి ప్రకటన

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 23 : వచ్చే శాసనసభా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ సమగ్ర విద్యా బిల్లును ప్రవేశ పెట్టడం జరుగుతుందని శాసన పరిషత్‌లో నేడు విద్యా మంత్రి శ్రీ బలరామరెడ్డి ప్రకటించారు.

శాసన పరిషత్ ప్రశ్నలకు జవాబులు చెబుతూ మంత్రి యీ విషయం తెలియజేశారు.

మద్రాస్, హైదరాబాద్ విద్యా నిబంధనలకు మారుగా సమగ్ర విద్యా నిబంధనలను 1964 జూలై 7వ తేదీన ప్రభుత్వం అమలు దిండిందని, యీ నిబంధనలను రాష్ట్రంలో అమలు చేయలేదనీ శ్రీ పి. వి. రాఘవాచారి అడిగిన ప్రశ్నకు సమాధానంగా విద్యామంత్రి తెలియ జేశారు.

మూడు డి. ఇ. ఒ. పదవులు, 19 డెప్యూటీ డి.ఇ.ఒ. ఇన్‌స్పెక్టర్ల పదవులు ఖాళీగా ఉన్నాయనీ, పరిమితమైన సాంకేతిక అర్హతలు కలవారు లభ్యమవనందున వీటిని భర్తీ చేయలేదనీ మంత్రి చెప్పారు.

—:o:—

సుఓ సమస్యపై మంత్రివర్గ ఉపసంఘం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 : పంజాబీసుబా సమస్యపై ప్రభుత్వానికి సలహా ఇచ్చేందుకు హోమ్‌మంత్రి శ్రీ నందా అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటుచేశారు. శ్రీయుతులు జగజ్జీవన్‌రామ్, సై.ఎం. చవాన్ సీం సంజీవరెడ్డిగార్లు ఇందులో సభ్యులు.

22 కోట్లతో రాష్ట్రంలో వరద నివారణ

నాల్గవ ప్రణాళికలో పని ప్రారంభం అగలదని రాజ్యసభలో డా॥ కె.ఎల్ రావు వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

ఆంధ్రప్రదేశ్‌లో వరదల నివారణకు ఏర్పాటుచేసిన సంఘం, 22 కోట్ల ఖర్చుతో మూడు బిల్లాలలో వరదల నివారణకు ఒక ప్రణాళిక సిఫారసు చేసిందని, నేడు రాజ్యసభలో నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖల సహాయ మంత్రి డా కె ఎల్ రావు, శ్రీ ఎమ్ సి షాకు తెలియచేశారు.

నాల్గవ ప్రణాళికలో యీ కార్యక్రమం అమలు చేయటం ఆరంభం అవుతుందనీ, అయితే, పథకం ఎప్పటికి పూర్తి అవుతుందో చెప్పటం కష్టం అనీ, డా. రావు వివరించారు.

1964 లో ఉధృతంగా వరదలువచ్చిన మీదట యీ సంఘాన్ని నియమించారనీ, ఏటా వరదలవలన పాడయే పంట భూమి 2 లక్షలనుంచి 4 లక్షల ఎకరాలవరకు ఉంటుందని, నష్టం సుమారు 6 కోట్లు మొదలుకొని 12 కోట్లవరకు ఉంటుందని మంత్రి తెలియ చేశారు.

—:o:—

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: అర్థికసరిస్థితిపై నివేదికను కేంద్ర అర్థికమంత్రి శ్రీ చింతామణి చౌధురి రేపు లోకసభకు సమర్పిస్తారు.

దేశంలోని క్లిష్ట అర్థిక పరిస్థితిని, ప్రభుత్వం తలపెట్టిన చర్యలను ఆయన ఆ నివేదికలో వివరిస్తారు.

శ్రీ స్వరణ్ సింగ్ భూటాన్ రాక

తింపూ, ఫిబ్రవరి 23 : భూటాన్‌లో రెండు రోజుల పర్యటన నిమిత్తము భారత్ విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ స్వరన్‌సింగ్ నేడిక్కడకు వచ్చారు.

భూటాన్ రాజు జిగ్మే దోర్జీ వాంగ్‌చుక్, పోదరి అయిన రాకుమారి దెకి శ్రీ స్వరన్ సింగ్‌కు స్వాగతం చెప్పారు. శ్రీ స్వరన్‌సింగ్ భూటాన్ సైనికదళం సమర్పించిన గౌరవ వందనం స్వీకరించారు. ప్రస్తుతం భూటాన్‌లో ఉన్న భారతీయ అధికారులు ఆయనకు పరిచయం గావింపబడ్డారు.

భారత విదేశాంగమంత్రికి స్వాగతం చెప్పేందుకు హెలిపాడ్ విమానాశ్రయానికి పెక్కుమంది భూటాన్ పౌరులు వచ్చారు.

విమానాశ్రయంనుంచి శ్రీ స్వరన్‌సింగ్ కారులో రాజభవనానికి వచ్చారు. అక్కడ శ్రీ స్వరన్‌సింగ్ భూటాన్ రాజు, రాజమాత అజిచోడెన్‌లతో సంప్రదాయానుసారం పట్టు వస్త్రాలను ఒకరికొకరు అందజేసుకున్నారు.

శ్రీ స్వరన్‌సింగ్ వెంట విదేశాంగ వ్యవహారాల కార్యదర్శి శ్రీ బి.కె. కపూర్ సిక్కిం, భూటాన్‌లలో భారత రాజకీయ అధికారి శ్రీ వి.హెచ్. కోయిల్హోలు కలరు.

శ్రీ కామరాజ్‌తో ఇందిర సమావేశం

పంజాబీసుబా, రాజ్యసభా ఎన్నికల వ్యవహారంపై చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 : కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజు, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీలు నేటిరాత్రి రెండుసార్లు సమావేశం జరిపారు.

పంజాబీసుబా సమస్యను గురించి, రాజ్యసభ ఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయ కార్యక్రమాన్ని గురించి వారు చర్చించినట్లు తెలుస్తున్నది.

రాజ్యసభకు, రాష్ట్ర శాసనమండలాలకు అభ్యర్థుల జాబితాకు తుదిరూపం ఇచ్చేందుకు రేపు సమావేశమవుతున్న కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డు మూడు, నాలుగు రోజుల పాటు తన సమావేశాలు కొనసాగించవచ్చు.

ఉన్న ఖాళీలకంటే ఎక్కువ పేర్లను పెక్కు రాష్ట్రాలు పంపగా, బీహార్, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, మైసూరులు తమ జాబితాలు రేపు పంపుతాయని తెలుస్తోంది.

ఉత్తరప్రదేశ్‌లో ప్రదేశ్ ఎన్నికల సంఘం లేనందువల్ల రాష్ట్ర ముఖ్యమంత్రి, పి.సి.సి. అధ్యక్షులు చెరి ఒక జాబితాను పంపవచ్చునని తెలుస్తోంది.

నేడు అధ్యక్షుడు శ్రీ కామరాజును కలసిన కొన్ని వారిలో శ్రీ జగజ్జీవన్‌రామ్, శ్రీ యు. ఎన్. ఢేబర్, శ్రీ కరణ్‌సింగ్, శ్రీ మెహర్‌చంద్ ఖన్నా, శ్రీ ఎ.కె. గుజ్రాల్, శ్రీ భగవత్‌దయాల్ శర్మ, శ్రీ దర్బారాసింగ్‌లు కలరు.

గుప్త ధనానికై దాడులు సాగింపు

రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 : గుప్తధనం ఎక్కడనైనా ఉన్నట్లు ప్రభుత్వానికి ఖచ్చితమైన సమాచారం తెలిస్తే తదనుగుణంగా అట్టి ప్రదేశాలపై దాడులు చేయటం జరుగుతుందని అర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ వి. ఆర్. భగత్ నేడు రాజ్య సభలో ప్రకటించారు.

గుప్తధనం కోసమై దాడులు జరిగే కార్యక్రమం ఇంకా కొనసాగుతున్నదా అనీ, గత రెండు నెలల్లో జరిగిన దాడులెన్నని శ్రీ అర్జున్ అరోరా ప్రశ్నించారు.

ఈ వివరాలు తెలుసుకొనటానికి వ్యవధి కావాలని మంత్రి కోరారు.

సిరియా ప్రభుత్వం సేనల కైవసం

అధ్యక్ష, ప్రధానుల అరెస్టు

టెల్ అవీవ్, ఫిబ్రవరి 23 :

సిరియాలో ప్రస్తుత ప్రభుత్వాన్ని కూలదోసి బాత్ పార్టీకి చెందిన ఒక వర్గం నాయకత్వాన నూతన పాలక మండలి ఏర్పాటైనట్టు ఇక్కడికి అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

పాత ప్రభుత్వ నాయకులైన సలాహితార్‌ను, జనరల్ అమిన్‌అల్ హఫీజును అరెస్టు చేశారు.

సాత్‌పార్టీ సంస్థాపకుడు, సైద్ధాంతికుడు అయిన మైకేల్ అఫ్లాకు, పార్టీ ప్రధాన కార్యదర్శి జనరల్ మన్సూర్ రజాజును, సిరియా రక్షణ మంత్రి జనరల్ మహమద్ బమరానేలను కూడా అరెస్టు చేశారు.

దేశమంతటా కర్ఫ్యూ నేటి ఉదయం 6 గంటల మంచి విధించారు.

సిరియా సరిహద్దులను, విమానాశ్రయాలను, నౌకా రేవులన్నిటిని మూసి వేశారు.

నూతన పాలక మండలిలో సభ్యులైన ఇద్దరు సేనానుల పేర్లు మాత్రమే రెడియో స్కూన్ రేడియో ప్రకటించింది. ఈ రేడియో ప్రసారాలు మినహా ఆ దేశ వార్తలు తెలిసేందుకు మరో మార్గం లేదు.

మేజర్ జనరల్ హఫీజ్ అసద్ రక్షణ శాఖ మంత్రిగా నియమితులైనారు. కర్నల్ అహమద్ స్వేదాన్ మేజర్ జనరల్ హోదాలో ప్రధాన సేనానిగా నియమితులైనారు.

వారిద్దరు కూడా బాత్ పార్టీ జాతీయ నాయకత్వ వర్గానికి చెందిన వారు. బాత్ అంతర్జాతీయ మండలి సిరియా నాయకత్వాన గత వంసత్సరం రద్దు చేసింది.

అరెస్టయిన నాయకులపై పార్టీ ఉన్న తాధికారి ట్రిబ్యునల్ విచారణను జరుపుతుందని రేడియో ప్రకటించింది. పార్టీ ఆశయాలకు 1964 మార్చి విప్లవానికిద్రోహంచేసిన నేరంపై వారినివిచారిస్తారు.

తిరుగుబాటుకు ప్రతిఘటన

నేటి ఉదయానికి సిరియాలో అధికారాన్ని సైన్యం హస్తగతం చేసుకొన్నదన్న వార్త

(మిగతా 5 వ పేజీలో

2 కుక్కలతో ఉపగ్రహం

సోవియట్ యూనియన్ ప్రయోగం

మాస్కో, ఫిబ్రవరి 23—శారీరక పరిశోధనలకై రెండు కుక్కలతో ఒక ఉపగ్రహాన్ని నేడు సోవియట్ యూనియన్ ప్రయోగించింది సోవియట్ వార్తా సంస్థ టాస్ ప్రకటించింది.

ఈటుసికాలుపెట్టాంకు, యుగొల్పాకు అని పేర్లు పెట్టారు.

ఉపగ్రహం ప్రయోగాలలో యిది 110వ.

ఈ ఉపగ్రహం 96.3 నిముషాలకు ఒక్కసారి భూమి చుట్టు పరిభ్రమిస్తుంది. తన ఉపగ్రహంలో ఒక ట్రాన్స్‌మిటర్‌ను అమర్చారు.

కాస్మో ప్రయోగాలలో రష్యా ఒక ప్రాణిని ప్రయోగించటం యిదే మొదలు.

—:o:—

కిరసనాయిలు పరిస్థితి

కేంద్రమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 : దేశంలో ఇప్పుడున్న కిరోసనాయిల్ ఉత్పత్తి, దిగుమతులు కలిపి దేశావసరాలకు సరిపోతుందని నేడు రాజ్యసభలో పెట్రోలియం రసాయనాలమంత్రి శ్రీ అలగేశన్ అన్నారు.

నిన్న ఉపమంత్రి శ్రీ ఇక్బల్‌సింగ్ చేసిన ప్రకటనపై నేడు ఆయన వివరణ ఇస్తూ పంపిణీ సరిగాలేనందున కొన్ని ప్రాంతాలలో లోటు కనబడుతున్నదని అన్నారు. అదే విధంగా పాలే అవసరాలకు తగినంత నూనెవున్నది.

ఈ ఇబ్బందిని తొలగించటానికి పంపిణీ విధానాలు, రేషనింగ్, ధరల అదుపు మొదలైన చర్యలు తీసుకొనవలసి వచ్చిందని ఆయన అన్నారు.

లోటు ప్రాంతాలకు వెంటనే కిరసనాయిల్‌ను తరలించవలసిందిగా ప్రయివేటు సంస్థలకు ఆదేశాలు ఇవ్వబడినట్లుకూడా ఆయన తెలియజేశారు.

—:o:—

పరిపాలనా సంస్కరణల సంఘం కార్యకలాపాలు

శ్రీ మొరార్జీ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 : పరిపాలనా సంస్కరణల సంఘం తన పనిని మార్చి 1 నుంచి ప్రారంభించాలని అభిలషిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు శ్రీ మొరార్జీదేశాయ్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి సూచించారని తెలియవచ్చింది. ఈ సంఘం కార్యాలయం ఏర్పాటుకు తగు సౌకర్యాలు కల్పించవలసిందిగా ఆయన కోరారు.

శ్రీమతి ఇందిరాగాంధి తనకు వర్తమానం పంపినందుకు శ్రీ మొరార్జీదేశాయ్ నిన్న సాయంకాలం ఈ సంఘంలో అనధికార సభ్యులు శ్రీయుతులు కె. హనుమంతయ్య హెచ్.వి. కామత్, హెచ్.సి. మాథుర్‌లతో సమావేశం జరిపారు.

శ్రీమతి ఇందిరాగాంధి పరిపాలనా సంస్కరణల సంఘం అధ్యక్షునికి కేబినెట్‌మంత్రి హోదాను, ఇతర సభ్యులకు సహాయమంత్రుల హోదా కల్పిస్తూ ప్రజాపరిపాలన వ్యవహారాల నిపుణులను ఇద్దరిని ఈ సంఘంలో చేర్చుకొనవలసిందిగా సూచించారు.

కాశ్మీర్ సమస్యపై ఎస్‌క్రూమాతో చర్చలు

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం సమావేశంలో ప్రధాని ఇందిర ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 :

ఘనా అధ్యక్షుడు శ్రీ క్వామే ఎన్‌క్రూమాతో నిన్న తాను జరిపిన చర్చలలో కాశ్మీర్ సమస్య ప్రముఖంగా ప్రస్తావనకు వచ్చినదని, ఈ సమస్యపై భారత్ వైఖరిని తాను వివరించానని ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం సమావేశంలో తెలియజేశారు.

శ్రీఎన్‌క్రూమా హనోయ్ వెడ్తూ గత రాత్రి ఇక్కడకుచేరారు. అంతకు ముందు ఆయన కరాచీలో అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌తో చర్చలు జరిపారు.

శ్రీ ఎన్‌క్రూమాతో తన సంభాషణల గురించి శ్రీమతి ఇందిరాగాంధి కార్యవర్గ సభ్యులకు తెలియజేస్తూ, సుప్రభావ వాతావరణాన్ని సృష్టించడం అవసరం కలదన్న విషయాన్ని తానొక్కి చెప్పానన్నారు.

ఒప్పందం కుదుర్చుకొనడానికిగల అవకాశాలను విస్తృతం చేసుకొనడమే తాష్కెంట్ ప్రకటన అర్థమని, ఉదాహరణకు ఉభయ దేశాల మధ్య అర్థిక సహకారానికి అవకాశం వున్నదని ఆమె చెప్పారు.

ఆసియా, ఆఫ్రికా వ్యవహారాలను గురించి తాము ఎక్కువగా చర్చించినట్లు ఆమె తెలిపారు.

కార్యవర్గ సమావేశం నేడు మొత్తం గంటన్నర సేపు జరిగింది. పలు సమస్యల చర్చకు వచ్చాయి.

కాశ్మీర్‌లోని సేనలను 1949 నాటి స్థాయికి తగ్గించే విషయమై పాకిస్తాన్‌తో కుదుర్చుకున్న ఒప్పందం పరిణామాలు ఎలా వుండగలవు అని ఒక సభ్యుడు రక్షణ మంత్రిని అడిగారు.

దానికి శ్రీ చవాన్‌సమాధాన మిస్తూ అందుకుగల సరిహద్దు రక్షణకు అవసరమైన సేనలను తగ్గించవలసిన పని వుండదన్నారు. ఈ ఒప్పందం ఫలితంగా ప్రత్యేకమైన రాజకీయ పరిణామాలేమీ వుండబోవని ఆయన చెప్పారు.

కాశ్మీర్‌పై 1948 లో భద్రతామండలి చేసిన తీర్మానానికి ఈ ఒప్పందానికి విరుద్ధంగానైనా సంబంధం వున్నదా అని ఏదొక సభ్యుడు ప్రశ్నించగా, ఆ రెండింటి మధ్య ఎలాంటి సంబంధంలేదని శ్రీ చవాన్ చెప్పారు. యుద్ధ విరమణ షరతులు పరోక్ష పద్ధతిలో పాటింపబడ్డాయని ఆయన అన్నారు.

అక్రమ ప్రవేశాలు తిరిగి జరుగకుండా వుండేందుకు తగు చోటా మీ పి తాష్కెంట్ ప్రకటనలో చేర్చాలని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఆశ్రమ చెందారని, ఆ దృష్టితోనే ఒప్పందాన్ని సంబంధించి వలసి వుండని ఆయన చెప్పారు.

హంగరీచే భారత్‌కు రు. 25 కోట్ల ఋణం

ఉభయ దేశాల మధ్య వాణిజ్యం, శాస్త్రీయ సహకారం విస్తరణ ఒప్పందాలపై సంతకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 :

నాల్గవ ప్రణాళికకు భారత్‌కు 25 కోట్ల రూపాయలు ఋణ సహాయం చేసేందుకు హంగరీ తన సంసిద్ధత తెలిపింది.

ఉభయదేశాలమధ్య వైజ్ఞానిక సంబంధాలు నెలకొల్పుకొనేందుకు, తమ వాణిజ్య విస్తరణకు, శాస్త్రీయ సహకార కార్యక్రమం సంయుక్తంగా నిర్వహించేందుకు ఉద్దేశించిన ఒక ఒప్పందంపై హంగరీ, భారత్‌లు నేడు సంతకాలు చేసినవి.

ఈ ఒప్పందాలలో ఒకదానిపింద బుడాపెస్ట్—బొంబాయిల మధ్య నేరుగా విమాన సర్వీసును ఉభయదేశాల విమాన సంస్థలు నెలకొల్పుతాయి.

రెండవ ఒప్పందంకింద ఉభయదేశాలు 1966, 67, 68 సంవత్సరాలకు వాణిజ్య ప్రణాళికలను రూపొందించినవి. ప్రస్తుత వాణిజ్య ఒప్పందం, బుదాల చెల్లింపుల ఒప్పందాల గడువును 1968 వరకు విస్తరించే పత్రంపై కూడా సంతకాలు జరిగినవి.

శాస్త్రీయ సహకార ఒప్పందంక్రింద శాస్త్రజ్ఞులు, సాంకేతిక గ్రంథాలు, పరిశోధన పత్రాల మార్పిడికి రెండేళ్ల కార్యక్రమం రూపొందించారు.

హంగరీ ఋణం 25 కోట్ల రూపాయలలో కొంత భాగం ప్రభుత్వరంగం కొనుగోళ్లకు, కొంత ప్రయివేటు రంగానికి సరఫరాపై వస్తువుల సప్లయికి వినియోగిస్తారు.

బ్రిటిష్ నౌకాదళం ప్రధానాధికారి రాజీనామా

లండన్, ఫిబ్రవరి 23 : బ్రిటిష్ నౌకాదళం ప్రధానాధికారి అడ్మిరల్ సర్ డేవిడ్ లూస్ నేడు తన పదవికి రాజీనామా ఇచ్చారు.

పుస్తకములు

రైతుల భూములు— సర్వేయరు పద్ధతుల పర్వే నేర్చుటకై కర్ణం, సర్వేయర్ సర్ వంచ్, రైతు కమతం. పోస్టేజీతో రు. 2/— శ్రీదుర్గా విద్యా మండలి — నిజామాబాద—2.

ఏజెంట్లు కావలెను

పుష్పరాజ్ సెంట్లు, కేండర్లు అమ్ముటకు ప్రతి ఊరిలో మంచి పేరు కలిగినవారికి ఏజెంట్లు కావలెను. కేలండర్ల శాంపిల్సు ఉచితం. పుష్పరాజ్ సెంట్లు & కేండర్స్, రాజమండ్రి—2.

భూమి అమ్మకము

హనుమకొండలో జనసంచారమున్నచోట 2 ఎకరాల భూమి అమ్మబడును. బి. లక్ష్మీకుమారి C/O ఇద్దరు కృష్ణారావు కాపాడియా, గుంటూరు.

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 5.50. (1) కొక్కోక శాస్త్రం (2) మనోగ్రాహి (3) ముఖవర్ణములు (4) 84 లక్షణములు. (5) రహస్య పోలో అల్బం, ఒక్కొక్క పుస్తకం రు. 2/— పోస్టేజి, ప్యాకింగు అదనం. ఇంగ్లీషులో వ్రాయబడి. SULEKHA BOOK DEPOT (APD—7) Beat No. 13. ALIGARH.

ఎలక్ట్రిక్ & రేడియో గైడ్

ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, రేడియో రిపేరు—మెకానిజం, అప్లయిడ్ మాగ్నెటిజం, ఎలక్ట్రికల్ మీటర్ వైరింగ్ వగైరా పూర్తి కోర్సు నేర్చుకొనుటకు రు. 50కి బ్రాన్ సిస్టర్ టేబులుకు స్వంత ఎలక్ట్రికల్ పర్స్పెక్టివు పెట్టుకొండి. (800 బొమ్మలు గల) రు. 12.50 వి.పి. పోస్టేజి రు. 2. శాస్త్రీయంగా సాదాగానూ మార్కెట్ 6" పెరుగింది, (అయితే నల్లపేషిన) వేయుస్తులో పనిలేదు. రు. 8.50 (వి.పి.పి. చార్జీలు రు. 2. SULEKHA BOOK DEPOT (APT-15 Beat No. 13, ALIGARH.

పేలము అమ్మకము

తుప్పుపట్టేటటువంటి రకముల తుక్కు సామానులు అనగా పనికిరానట్టి టెండరు బాయిలర్, అండర్ ఫ్రేమ్స్, చాలీస్, సి. ఐ. ఇంజన్ సిలిండర్, ఎం. ఎస్. తుక్కు, ఉక్కు స్ప్రింగ్ తుక్కు, నీల్ సెంటర్లు, ఖాళీయైన రిపెట్టీకల్స్, షైన్ రైటర్లు, పనికిరాని మెషిన్లు, పనికిరాని కాగితము, ఖాళీ సిమెంటు సంచులు వగైరాలున్నవి మరియు పనికిమాలిన ఉక్కు, తుక్కు సామానులు అనగా బింకు, అల్యూమినియం, కంచుకు చెందిన తుక్కు సామానులు, బోరింగులు వగైరాలు జనరల్ స్టోర్స్‌డిపో, పెరంబూరునుండి 2—3—66 లేదీ, ఆ తర్వాత దినములో ఉ. 10 గంటల కున్న మధ్యలో పనికిమాలిన రోలింగ్ స్టాకు తనగా వాగన్లు, అండర్ ఫ్రేములు వగైరాలు పట్టాభిరాం మిలిటరీ స్టెడింగునందు లేదా 9—3—1966 న. 10 గంటలకున్ను, మెసర్స్ చంద్రమౌళి & కంపెనీ, నెం. 117, ఆర్మీనియన్ వీధి, మద్రాసు—1 వారికి బహిరంగవేలములో, ఇండియా ప్రెసిడెంటుతరపున కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్, దక్షిణ రైల్వే, మద్రాసు—23 వారి ఉత్తర్వుల మేరకు జరుపబడును. కేటలాగులు అక్షర్లవద్దలభించును.

ప॥గోదావరిజిల్లా కో.ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ - ఏలూరు

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన వస్తువులు సరఫరా చేయుటకుగాను సీలుచేసిన కొటేషన్లు కంట్రాక్టర్లనుండి 28—2—66 మధ్యాహ్నము 3—00 గంటలలోగా అందుటకు ఈ క్రింది సంతకముదారునికి కోరబడుచున్నవి.

1. 1½" సైజు హాండ్ బ్రోచర్ గ్రనైట్ కంకర, సుమారు 60 యూనిట్లు (ఎం. డి. ఎస్. ఎస్. స్పెసిఫికేషన్ నెం. 5 ప్రకారము) (నలేరు క్వారీ)

2. ¾" సైజు గట్టి బ్లూ గ్రనైట్ కంకర, (ఎం.డి.ఎస్.ఎస్. స్పెసిఫికేషన్ నెం.30 ప్రకారం) సుమారు 498 యూనిట్లు. (నలేరు క్వారీ)

3. గోదావరి ఇసుక (మంచిది, శుభ్రమైనది. ఆర్. సి. సి. పనికి పనికివచ్చు మూలక ఇసుక వెంటనే పనికి ఉపయోగపడునట్లుగా వుండవలెను. సుమారు 265 యూనిట్లు.

4. నల్లరేగ్గ సమీపం ఎర్రకాల్వలోని ఇసుక (మంచిది, శుభ్రమైనది. ఆర్. సి. సి. పనికి పనికివచ్చు మూలక ఇసుక వెంటనే పనికి ఉపయోగపడునట్లుగా వుండవలెను. సుమారు 265 యూనిట్లు.

ధరావతు సొమ్ము రు. 1,357 లు. దీనిని కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్, ఏలూరులో సైలన్సుకువెంటనికరెంటు అకౌంటు నెం. 4 లో జమ చేయవలెను. ఏ కారణములు తెలుపకయే అన్ని టెండర్లు గాని లేక ఏ ఒకదానినైనను నిరాకరించుటకు ఈ క్రింది సంతకముదారునికు అధికారము కలిగియున్నారు. తక్కువ మొత్తమునకైన టెండరును అంగీకరింపవలయునను నియమమునకు ఈ క్రింది సంతకముదారుడు బద్ధులు కారు.

సరఫరా చేయవలసిన వస్తువులు ఎం. డి. ఎస్. ఎస్. స్పెసిఫికేషను ప్రమాణమునకు సరిగానుండవలెను. స్పెసిఫికేషను ప్రకారము లేని వస్తువులు నిరాకరించుటకు ఇంజినీర్ ఇన్—చీఫ్ వారు అధికారము కలిగియున్నారు.

అంగీకరింపబడిన టెండరరు వెంటనే కాంట్రాక్టుతో ఒప్పందము వచ్చి 45 రోజులలోగా వస్తువులు సరఫరా చేయవలెను.

వస్తువులను తాడేపల్లిగూడెంలోని మోడల్ రైస్‌మిల్ వద్ద పర్చ్‌సుస్టోర్‌లో స్టాకు చేయవలెను.

ఏలూరు } కొమ్మారెడ్డి సూర్యనారాయణ
తే. 6.2.66 } ప్రెసిడెంటు.

బదరీలో స్థిరపడు చోట్లు ధ్యానం! తేది 15—4—66 రాజమండ్రి నుండి కాశ్మీరు, కాశీ, బదరీ, ద్వారక మొ.

శ్రీ రాజా యాత్రా సర్వీసు

టూరిస్టులకు, యాత్రికులకు ఎప్పటికప్పుడు ఆధునిక సౌకర్యములతో 52 వ పర్యటన ఏర్పాటు చేయబడును. వివరములకు: పి వెం. సుబ్బరాజు, పోస్టరు, (via నార్నేపల్లి, ఎ.గో. జిల్లా, A P.

వ్యాపారము

హోటల్ (ట్రాన్సిస్టర్ (2 బ్యాండ్ ఆల్ వరల్డ్) రు. 165/—లకు మీ స్థానిక ప్రాంతములో మీ పేరుమీదనుండి ఏర్పాటయినది నెలకు రు. 500/— సంపాదించుకొని సావకాశముగల పేదలకు ఇవ్వబడును. నమోదు పుస్తకములు వ్రాయబడి. పరిశీలనగా సంపర్కించబడును. Post Box No. 1222 Delhi-6

ఇవి చదివేరా?

విద్యార్థినీ:- మీ పిల్లల బాగుకు పనికివచ్చే కొన్ని వందల ఉపయోగ విద్యా వివరాలు రూ. 5.50 చేతివ్రాసులు:- ధనసంపాదనకు పనికివచ్చే అనేక వందల మంచిసరుకులు చేసే సులభ మార్గాలు రూ. 3.50 మంత్రశక్తి- మోక్షాన్నిచ్చు సిద్ధిని చేసే అనేక మంత్రాల వాటి గోప్యరహస్యాలు, సాధన మార్గాలు. రూ. 3.50 జీవిత రహస్యాలు- మీ మానాపమృత్యువు భూతకాలమేదనే తెలుసుకోదగ్గ అనేక కామ సూత్రాలు. రూ. 3.50 యువతి:- స్త్రీలనుగురించి తెలుసుకోదగ్గ అనేక మంచి కుతూహల విషయాలు రూ. 3.50 సంతానము:- అవసరం లేనపుడు గర్భం రాకుండా 60 నవీన సులభ మార్గాలు రూ. 3.50 పోస్టుఖర్చులుచితం దేశసేవ ప్రచురణలు ఎలూరు ఆంధ్రకు వ్రాస్తే, వి. పి. పోస్టుద్వారా పంపబడును

సోడా ఆష్ & కాస్టిక్ సోడా

అందుబాటులోనున్నవి: మె. సౌరాష్ట్ర కెమికల్స్, పోర్‌బందర్ కొనుగోలుదార్లు సౌరాష్ట్ర కెమికల్స్ అడ్రసుకాదు మె. సౌరాష్ట్ర కెమికల్స్ వారితో, సేల్సుకోసం ప్రకటించబడినది గ్రహించి మోసపోగలరు. మెలిలకీ ట్రేడర్సు 65, గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు—1

FREE ONE WATCH

4 Jewels Radium, Shock-Protected Chrome

Rs 38

Guarantee 3 Years

Postage Rs. 2/- Extra

One watch FREE with order of two watches in Single Packing. Stock Limited

WRITE IN ENGLISH

VIJAYA RAJAN WATCH Co.

P.O. BOX. No. 3068. BOMBAY. 3.

పాత మోటారుకార్లు కావలెను

పాతకార్లు — రోల్స్ రాయిస్, మెర్సిడస్, హిస్పానోసూజా, డ్యూసెన్‌బర్గ్, ఇసోటా ఫ్రాస్‌చిని లేక అట్టి రకములవానిని సమ్మతి చేయుదలచినవారు జాబు నెం: 4838, C/O ఆంధ్రపత్రిక, నెం: 7, తంబుచెట్టివీధి, మద్రాసు—1కి వ్రాయగోరవలెను.

తుపాకులు వగైరా అమ్మకము

స్టాండర్డ్ మరియు లక్సరీ బోర్డుగల DB/SB తుపాకులు, DB/SB రైఫిళ్లు, పిస్తోళ్లు, రివాల్వర్లు, ఆర్డినెంటర్ మరియు పబ్లిక్ లోడింగ్ ఆయుధములు వంటివి మంచిధరలకు మేము కొనగలము. అధికంగా సమ్మతి చేయగలవారు జాబు నెం. 4837 C/O ఆంధ్రపత్రిక, నెం. 7, తంబుచెట్టివీధి, మద్రాసు—1కి వ్రాయవలెను.

నేషనల్ ట్రాన్సిస్టర్

బహుమానంగా కలుగొనబడినజేబురేడియో - పెద్దరేడియోలాగానులుకును. ట్రాన్సిస్టర్లు, లౌడ్‌స్పీకర్లు, బ్యాటరీలు గ్యారంటీ. జపాన్ తయారీ శ్రేష్ఠప్రకారంపనిచేసే సంగీతం, వార్తలు వగైరా వినండి. ప్రపంచంలోనిప్రతి స్టేషనుస్థానినంగానినలుగు గ్యారంటీ. మీటర్ నిర్దిష్టంగా పనిచేయబడును. బాటరీ సెట్టులో పనిచేయును. అనువైనది. అందమైనది

ఆహారం కొరత, అత్యావసర పరిస్థితి కొనసాగింపుపై విమర్శ

రాష్ట్రపతి ప్రసంగంపై రాజ్యసభ చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:

రాష్ట్రపతి ప్రసంగంపై రాజ్యసభలో నిన్న రెండున్నర గంటలసేపు జరిగిన చర్చలో పలువురు సభ్యులు ప్రభుత్వ ఆహార విధానాన్ని, అత్యావసర పరిస్థితి కొనసాగింపును విమర్శించారు.

చర్చలో పాల్గొన్న సభ్యులందరూ ఆహార సమస్యను ప్రస్తావించి, ఎన్నేండ్లు గడిచినా అది పరిష్కారం కావందుకు విచారం ప్రకటించారు.

చర్చను ప్రారంభించిన నామినేటెడ్ సభ్యుడు శ్రీ సత్యనారాయణ ప్రసంగిస్తూ, గత 18 సంవత్సరాలుగా ఆహారోత్పత్తి విషయంలో ప్రభుత్వం శ్రద్ధ వహించలేదని అన్నారు. ఆహారశాఖమంత్రి ఢిల్లీలోని వివిధ దేశాల రాయబారులను కలుసుకోవటాన్ని శ్రీ దయాభాయ్ పటేల్ విమర్శించారు. 18 సంవత్సరాలూ కాంగ్రెస్ పాలన అనంతరం మన్వం భిన్నాభిప్రాయాన్ని చేస్తున్నామనేది అసమానకరమని ఆయన అన్నారు.

శ్రీ యస్. గోవిందరాయర్, శ్రీ డి. యల్. షేన్‌గున్న అత్యావసర పరిస్థితి కొనసాగింపును విమర్శించారు. అత్యావసర పరిస్థితి పేరిట ప్రభుత్వం పర్యవసానాలను పాత్రగుర్తు చేసుకున్నదని ఆయన అన్నారు.

విప్లవిత ప్రైవిక శిక్షణ ప్రవేశపెట్టవలసిందని శ్రీ యస్. పాల్‌సింగ్, శ్రీ ఆర్. పి. లాడే ప్రభుత్వాన్ని కోరారు.

దేశమంతటా సమానంగా ధాన్యాలను పంపిణీ చేయాలని శ్రీ ఎ. పి. శర్మ కోరారు. దిగుమతులకన్నా, దేశంలో ఉత్పత్తికే ఇతోధిక ప్రాధాన్యం యివ్వాలని ఆయన అన్నారు.

ఆర్థిక వ్యవస్థ పురోగమనం మందగిస్తున్న మూలనలు కనిపిస్తున్నాయని శ్రీ పి. ఆర్. రామకృష్ణన్ అన్నారు. ప్రణాళికా పంపకాలు యింకా ప్రాధాన్యం యివ్వాలని ప్రభుత్వం ఆయన విమర్శించారు.

పేరు పంపాదించుకోవాలనే తాపత్రయంలో వర్గీయ రఫీ అహమద్ కిద్వాయ్ ఆహారంపై కంట్రోలు రద్దు చేశారనీ నేటి క్లిష్టతకు అదే కారణమనీ, ప్రస్తుత ఆహార మంత్రి అనుసరిస్తున్న విధానం వ్యయం సమృద్ధి సాధనకు తోడ్పడ గలదనీ శ్రీ పి. జి. కరుతిరుమాన్ అన్నారు.

అక్షణ నిబంధనలను రద్దు చేయుటయే కాక, అనికాకుండా పాలించలేని రక్షియాంగ మంత్రి రాజీనామా చేయుటయో జరగాలని శ్రీ యస్. యస్. శివర్జీ అన్నారు.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ ప్రసంగిస్తూ, వియత్నాంపై భారత్ మౌనం వహించలేదనీ, భారత్ అభిప్రాయాలు లోక విదితమనీ అంతర్జాతీయ రంగంలో కేవలం తాగుబోతుగా తయారైనందువల్ల లాభం లేదనీ అన్నారు.

చర్చ నేడు కొనసాగుతుంది.

—o:o—

కంప్యూటర్ల వలన నిరుద్యోగం ప్రబలదు

జీవితభీమా సంస్థ ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 22 : జీవిత భీమా సంస్థలో కంప్యూటర్లను ఏర్పాటు చేసిన కారణంగా ఎవరూ ఉద్యోగాల నుండి తొలగింపబడరనీ జీవితభీమా సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు.

కంప్యూటర్లను ఏర్పాటు చేయటం వలన భీమా పట్టాలు పుచ్చుకొన్న వారికి సౌకర్యాలు ఎక్కువ కాగలవనీ ప్రపంచ మంతటా యిదే పద్ధతి అవలంబించబడుతున్నదనీ జీవితభీమా సంస్థ ఒక ప్రకటనలో తెలియ జేసింది.

వివాహము

విజయవాడ, ఫిబ్రవరి 23 : శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్‌గారి పెదరులు, శ్రీ కానూరి రామానంద చౌధురి కుమారుడు చి. రంజిత్ కుమార్‌కు, శ్రీ పీరమాచనేని గంగాధరరావు (డోకిపర్రు) గారి కుమార్తె చి. సౌ. ప్రేమకుమారికి, శ్రీ కానూరి వెంకటరత్నం గారి కుమార్తె చి. సౌ. సత్యవతికి, శ్రీ అన్నే వెంకట రామయ్యగారి కుమారుడు చి. పల్లి శార్దూలరావు (ఎం. బి. బి. ఎస్)కు నేడు ఇక్కడ వైభవంగా వివాహం జరిగింది. కృష్ణా జిల్లా కైకలూరు మిల్లర్ల హాలులో జరిగిన ఈ వివాహానికి కేంద్ర మంత్రులు శ్రీ సంజీవయ్య, శ్రీ రఘురామయ్యగార్లు, శాసన మండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రముఖ సినీనటులు అక్కినేని నాగేశ్వరరావు, శాసన సభ్యులు శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, పేటబాబయ్య, శ్రీ పట్టాభి రామారావు, డాక్టర్ టి. వి. ఎస్. రమణయ్య, పద్మజనేని వెంకట్రావు, చొప్పన్న కుటుంబరావు, ముళ్ళపూడి వారిత్యంద్ర ప్రసాద్, పార్లమెంటు సభ్యులు శ్రీ వార్ల వెంకటేశ్వరరావు, మాగంటి అంకయ్య, మిన్నుల మార్యనారాయణ, పురపాలక అధ్యక్షులు శ్రీ బుద్ధాస్, జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ మండలి కృష్ణారావు, శ్రీ పచ్చి పులుసు సుబ్బారావు, శ్రీ పచ్చన పాపయ్య, శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు, శ్రీ పర్వతనేని, భూషయ్య, శ్రీ పి. పూర్ణచంద్రరావు (విజయా పిక్చర్స్), శ్రీ కె. శ్రీనివాసరావు (నవయుగ), శ్రీ కాక్లు వెంకటేశ్వరరావు (వాణి పిక్చర్స్), శ్రీ గోగినేని వెంకటేశ్వరరావు, శ్రీ వి. జి. కె. ప్రసాద్ (సేషెల్ ఇంజినీరింగ్), శ్రీ కొమ్మిడి తిరుగరాజు, కృష్ణా—గుంటూరు—పశ్చిమ గోదావరి జిల్లాల బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ పోలెండు పార్లమెంటు ప్రతినిధులను నారాయణుడు పోలెండ్ పార్లమెంట్ సభాపతి శ్రీ జెస్లా వైచెక్‌కు ఈనెల 14 వ తేదీన రాష్ట్రపతిభవన్‌లో స్వాగతమిచ్చారు.

7వ తరగతికి పబ్లిక్ పరీక్ష

వచ్చేయేటినుంచి ప్రారంభించనున్నట్లు

శాసన మండలిలో విద్యామంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, ఫిబ్రవరి 23 :

విద్యామంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి, నేడు విధానమండలిలో, ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఏడవ తరగతికి పబ్లిక్ పరీక్షలను యేర్పాటు చేయాలని సంకల్పించిందని తెలియ చేశారు.

ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. ఆనందం అధ్యక్ష స్థానంలో ఉన్నారు.

ప్రసిద్ధ విద్యావేత్తలతో కూడుకున్న రాష్ట్ర విద్యా సలహా సంఘం, వివిధ అంశాలను విపులంగా పరిశీలించిన పిమ్మట పబ్లిక్కు పరీక్షలను పెట్ట వలసిందిగా ప్రభుత్వానికి సిఫార్సు చేసిందని మంత్రి అన్నారు. ప్రశ్నోత్తరాల తరువాత శ్రీ వి. పి. రామారావు గారి తదితరులకు జవాబు చెపుతూ మంత్రి పై విధంగా అన్నారు.

పబ్లిక్కు పరీక్షలు పెట్టే ముందు, దపాలు వారీగా, విద్యార్థుల సామర్థ్యం పరీక్షించటం జరుగుతుందనీ, అట్టి పరీక్షలలో వచ్చిన మార్కులను, పబ్లిక్కు పరీక్షలలో వాటిని కలపటం జరుగుతుందనీ మంత్రి పేర్కొన్నారు.

అంతకు ముందు, శ్రీ రామారావారి హుజ్లాడుతూ, పబ్లిక్కు పరీక్షా విధానం బాజా పట్టిన పాత పద్ధతి అనీ, పబ్లిక్కు పరీక్ష పెట్టటం వెనకడుగు వేయటం అనీ విమర్శించారు. దేశంలో అనేకమంది విద్యావేత్తలు,యీ పద్ధతి వనికిరాదన్నారని కూడా వీరు చెప్పారు.

తాష్కెంట్ ప్రకటనచే భారత్ ప్రతిష్ఠ హెచ్చింది

హంగరీ ప్రధాని ప్రశంస

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: తాష్కెంట్ ప్రకటనపై సంతకం చేయటం ద్వారా శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ చూపిన శాంతి మార్గాన్ని భారత్ అనుసరిస్తున్నట్లు ఋజువైందని హంగరీప్రధాని కల్లాయ్ అన్నారు.

ఎర్రకోట దగ్గర కల్లాయ్ దంపతులకు నేడు జరిగిన పౌర సన్మానంలో శ్రీ కల్లాయ్ ప్రసంగిస్తూ, ప్రపంచంలో భారత్ ప్రతిష్ఠ తాష్కెంట్ ప్రకటన వలన హెచ్చిందని అన్నారు.

హంగరీ, భారత్ దేశాలమధ్య ఎప్పుడూ సత్సంబంధాలు ఉన్నవని ఆ సభలో ప్రసంగిస్తూ ప్రధాని శ్రీమతి గాంధి అన్నారు. గత పది సంవత్సరాలలోనూ భారత హంగరీ దేశాలమధ్య వ్యాపారం 30 లక్షలమంది 10 కోట్లకు పెరిగిందని ప్రధాని ఇందిరా గాంధి పేర్కొన్నారు.

ఆంధ్రపత్రిక కార్యాలయానికి ప్రావ్దా ప్రతినిధులరాక

విజయవాడ, ఫిబ్రవరి23 : రష్యాకేంద్ర, కమ్యూనిస్టు పార్టీ పత్రిక 'ప్రావ్దా' ప్రతినిధులు శ్రీయుతులు బోరిస్. బి. స్కుర్కిన్, యూరిగాట్ లోబర్, ప్రసిద్ధ భారతదేశ ప్రతినిధి బోరిస్ డి. పారెబ్రియాకొవ్ తమ బృందంతో యీ ఉదయం యిక్కడ 'ఆంధ్రపత్రిక" కార్యాలయాన్ని సందర్శించారు.

వారికి ఆంధ్రపత్రిక సహాయ సంపాదకులు శ్రీయుతులు పి. ఎస్. ప్రకాశరావు, వి. వి. నరసింహారావు, మేనేజరు శ్రీ వి. రమేష్‌బాబు హృదయ పూర్వకంగా స్వాగతం పలికి కార్యాలయంలోని వివిధ విభాగాలను చూపించి, అవి వ్యవహరించే తీరును వివరించారు.

'ప్రవ్దా' బృందంతో శ్రీయుతులు కాట్రగడ్డ రాజగోపాలరావు, టి. వెంకటేశ్వరరావు, ఏటూరి బలరామమూర్తి కూడా వచ్చారు.

వారి గౌరవార్థం ఏర్పాటు చేసిన అల్పాహారం అనంతరం వారు సంపాదక వర్గ సభ్యులతోను పరిపాలనా శాఖ బృందంతోను ముఖాముఖి సంభాషణలు జరిపారు.

మాస్కోలో 'ప్రవ్దా' పేపరు కమ్యూనిస్టు పార్టీ పత్రిక అనీ, ప్రభుత్వం తరపున ఇబ్బందిపడుతూ ఉందని వారు ప్రకటించారు. పార్టీ నిర్ణయించిన విధానాలనే ప్రభుత్వం అమలు జరపాలి కాబట్టి సూత్రంగా పార్టీకి, ప్రభుత్వానికి విభేదం లేకపోయినా ఆ విధానాలపై అవలంబించే దృక్పథంలో గాని, అమలు చేసే తీరులో గాని ఎన్నో విభేదాలు ఉన్నాయనీ, 'ప్రవ్దా' ద్వారా ప్రభుత్వ లోపాలను, ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించటం జరుగుతుందన్నారు.

'ప్రజావాణి' అనే శీర్షిక ద్వారా ప్రజలు ఎదుర్కొనే సమస్యలను యిబ్బందులను ప్రాముఖ్యంగా ప్రకటించి వాటికి తగిన సమాధానాలను పత్రిక ద్వారా ప్రకటించటం జరుగుతుంది. ఈ ప్రకటనను ప్రభుత్వం అతిశ్రద్ధతో గమనించి తగు చర్య తీసుకుంటుంది అన్నారు. 'ప్రవ్దా' అభిప్రాయాలను ప్రభుత్వం అత్యంత విలువ యిస్తుందని 'ప్రవ్దా' పత్రికకు ప్రభుత్వశాఖలలో ఎక్కువ పలుకుబడి ఉంటుందని వివరించారు.

ఈ లేఖిని ద్వారానే ప్రజాభిప్రాయం వ్యక్తం అవుతుందని, పత్రిక పాపులర్ ఎక్కువగా వీటివల్లనే లభిస్తుందన్నారు.

కేంద్ర పార్టీ తరపున నియమింపబడిన సంపాదక వర్గం ఉంటుందని వారు సంపాదకీయ విధానాలను నిర్ణయిస్తారని, పత్రిక సంపాదకీయాలను ఆ సంపాదకవర్గ సభ్యులు ముందుగా పరిశీలించి తగు సూచనలు చేస్తారు అన్నారు. అయితే ముఖ్య సంపాదకుల అభిప్రాయానికి లగిన విలువ లభిస్తూనే ఉంటుందన్నారు.

సంపాదకులు, ఉపసంపాదకులు తమ విధులను నిర్వహించుటకు వెల చేతాలు తీసుకుంటూ ప్రత్యేకంగా తమలోని శక్తి సామర్థ్యాలను బట్టి అధికంగా వ్రాసి గౌరవ వేతనం సంపాదించుకోవచ్చు అన్నారు. పత్రికా నిర్వహణాధికారులు అనుమతిని పొంది యితర పత్రికలకు వ్యాసాలు వ్రాసి కాని, గ్రంథ రచన చేసికాని అదనంగా సంపాదించుకోవచ్చు అన్నారు. అలా చేయటానికి అనుమతి లభిస్తూనే ఉంటుంది అని వివరించారు.

ఆంధ్రపత్రిక కార్యాలయం

కేంద్రమంత్రులు రఘురామయ్య, సంజీవయ్య రాక

విజయవాడ, ఫిబ్రవరి 23 : కేంద్ర మంత్రులు శ్రీయుతులు కె. రఘురామయ్య, డి. సంజీవయ్య యీ మధ్యాహ్నం ఆంధ్రపత్రిక కార్యాలయానికి విచ్చేశారు. ఆంధ్రపత్రిక సహాయ సంపాదకులు శ్రీయుతులు పి. ఎస్. ప్రకాశరావు, వి.వి. నరసింహారావు, మేనేజరు శ్రీ వి. రమేష్‌బాబు వారికి హృదయపూర్వక స్వాగతమిచ్చి పత్రికా నిర్వహణలోని వివిధ విభాగాలను వివరించారు. ఉప సంపాదకులకు ఉద్యోగ బృందానికి వారిని పరిచయం చేశారు.

శ్రీయుతులు రఘురామయ్య, సంజీవయ్యతోపాటు శ్రీయుతులు కె. ఎల్. ఎన్. ప్రసాద్, ఎన్. వెంకటరావు (ఎం. ఎల్. ఎ) బాచిన మబ్బారావు గారలు కూడా ఆంధ్రపత్రిక కార్యాలయానికి విచ్చేశారు.

—o:o—

గయా, ఫిబ్రవరి 23 : తాష్కెంట్ ఒప్పందం భారత పాకిస్తాన్‌ల మధ్య శాంతి యుత వాతావరణాన్ని సృష్టించిందని, ఈ వాతావరణం యీ రెండు దేశాలకు ప్రగతి సాధనకు మించి ఆపకాశమని రక్షణ మంత్రి శ్రీ చవాన్ గత రాత్రి యిక్కడ గయ జిల్లా పౌరుల మండలి సభతో అన్నారు.

విశ్వ విద్యాలయాలలో జోక్యం తగదు

శాసనసభలకు గజేంద్రగడ్కర్ హితవు:

లక్నో యూనివర్శిటీలో స్నాతకోపన్యాసం

లక్నో, ఫిబ్రవరి 23 :

విశ్వవిద్యాలయాల స్వయం నిర్ణయాధికార ప్రతిపత్తి విషయంలో జోక్యం చేసుకోబోమని శాసన సభలు దృఢ నిర్ణయం గైకొనాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గజేంద్రగడ్కర్ యిక్కడ చెప్పారు.

తమపై ఉన్న గురుతర కార్యభారం గురించి విశ్వవిద్యాలయాలకు బాగా తెలుసనీ, బయటి వారి జోక్యానికీ, ఒత్తిడులకు గురి అవుతున్నారనే భావన ఆ సంస్థలకు కలుగనీయరాదని ఆయన అన్నారు.

వ్యాయు స్థానాల పలనే, విశ్వవిద్యాలయాల స్వతంత్ర ప్రతిపత్తిని, అధ్యాపకుల సర్వాధికారాలనూ, శాసన సభలూ, ప్రజలు గౌరవించాలని ఆయన అన్నారు.

ఇటీవల లక్నోవిశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ, భారత ప్రధాన న్యాయమూర్తి ఇంకా యిలా అన్నారు :—

భారత్ వంటి పర్యవేక్షణ ప్రజాస్వామిక దేశంలో విశ్వవిద్యాలయాలు నిర్వహించవలసిన పాత్ర "అత్యంత ప్రధానం, విస్మరాత్మకం" అయినది.

విశ్వవిద్యాలయాలను వర్తమాన సాంఘిక, ఆర్థిక పరిణామాలకు అనుగుణంగా, స్వేచ్ఛాయుతంగాను, చైతన్యవంతంగాను, సమగ్ర స్వభావంగాను రూపొందించాలి. సాంఘిక, ఆర్థిక సమస్యలపై ప్రజల భావాలను అవి ప్రతిబింబిస్తాయి, అట్టి సమస్యలకు శాసన సభలు రూపొందించే వివిధ పరిష్కారాల అర్థతా, ఆసక్తతలను పర్యవేక్షించడంలో నిర్మాణాత్మకంగా ఆ సంస్థలు తోడ్పడాలి.

విశ్వవిద్యాలయాలలో తరచుగా చెలరేగుతున్న ఆందోళనోద్యమాల గురించి, విశ్వవిద్యాలయాల బోధనాభాష గురించి వ్యర్థ వాగ్వివాదం చెలరేగింది. ఆ సమస్యను ఆవేశరహితంగా నిర్మాణాత్మకంగా పరిశీలించారు.

పవిత్ర స్వేచ్ఛాయుత వాతావరణంలో అధ్యాపకులు స్వయంపాలిత విశ్వవిద్యాలయాల స్వతంత్ర ప్రతిపత్తిని పరిరక్షించే వారు తమ బాధ్యతలను నిర్వహించ గలరు.

శాసనాలు చేసే విషయంలో శాసన సభల అధికారాన్ని గురించి విశ్వవిద్యాలయాలకు స్వతంత్ర ప్రతిపత్తి కేవలం వారు వర్తరికేలించటం లేదు. విశ్వవిద్యాలయాల నిర్ణయాధికార పరిధిలోని వ్యవహారాలలో శాసనసభలు అనవసరంగా జోక్యం చేసుకోరాదని మాత్రమే చెప్పటం జరుగుతున్నది. అట్టి జోక్యం విశ్వవిద్యాలయాల నిర్వహణ దెబ్బతీయుతుంది.

ప్రజాస్వామ్యం అభివృద్ధి పురోగతుల పాలనలో విశ్వవిద్యాలయాల పాత్ర ప్రాధాన్యం ఇంతని చెప్పటానికి సాధ్యపడదు. అందుచే మన ప్రజాస్వామిక శాసనసభలు విశ్వవిద్యాలయాల వ్యవహారాల్లో జోక్యం చేసుకోబోమని తీర్మానించుకొంటే భారత ప్రజాస్వామ్యానికి దోహదం అరుగగలదు. అది అధికార వినియోగానికి సంబంధించిన విషయం కాదు. జోక్యం కల్పించుకోవటానికై ఆ అధికారాలను ఉపయోగించటం ఎంతవరకు సముచితం, విజ్ఞతాయుతం అనేదే సమస్య.

విద్యకు సంబంధించిన విషయాలలో సూత్రప్రాయమైన ఆదేశాలను జారీ చేసే అధికారాన్ని శాసన సభలు ప్రభుత్వ యంత్రాంగానికి దత్తం చేయరాదు. అనుభవజ్ఞులు, విజ్ఞాన సంపన్నులైన విద్యావేత్తల మండలికి ఆ విషయాలను వదిలి వేయటం మంచిది.

యూనివర్శిటీలలో అధ్యాపకులకు కూడా స్వేచ్ఛా, స్వతంత్ర ప్రతిపత్తులుండటం అవసరం, విశ్వవిద్యాలయాల అధికార యంత్రాంగం, విద్యాబోధనా విషయాలలో జోక్యం చేసుకోరాదు.

ప్రజల భావనలో అధ్యాపకులకు గౌరవ ప్రధమైన స్థానం ఏర్పరచేందుకు తగు కట్టుదిట్టాలు చేయాలి. రాజకీయాలు, రాజకీయ అధికారం ప్రధాన పాత్ర వహించవలసి ఉన్నది. అయితే వీటి పంపకపు ఉన్న ప్రాధాన్యం అసమానమైనది. విజ్ఞాన పాండిత్యాలకు గౌరవ ప్రధమైన సముచిత స్థానాన్ని లభించేలాచేయటానికి విశ్వవిద్యాలయాలు కృషి చేయాలి.

విశ్వవిద్యాలయాధ్యాపకులకు స్వతంత్ర ప్రతిపత్తి ఉండాలన్నంత మాత్రాన, తాము సర్వానికి అతీతులమనే భావనతో గిరిమేడ కట్టుకోకూడదు. తమ కర్తవ్యాలు సామాజిక ధర్మాన్ని అన్ని వారు గుర్తించాలి. సమాజావసరాలకు తగినట్లుగా వారు వ్యవహరించాలి.

ఆందోళన పిల్లలు విశ్వవిద్యాలయాల జీవన సరళికి విఘాతం, భావి పౌరుల విద్యార్థులు నుండి ప్రమేయమేమీ లేకుండా నిశ్చలదృష్టితో విద్యార్థులనం సాగాలి.

విద్యార్థులు యువకులనీ, వారు ఆవేశపరులుగా ఉండటం సహజమనీ అధికారులు గుర్తించాలి. విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకొని వారిని ఉపశమింప చేయటానికై అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలి.

విద్యార్థులను ఆందోళనోద్యమాలలోకి లాగకూడదు పెద్దలు ఆకర్షించరాదు.

విశ్వవిద్యాలయాల్లో ప్రాంతీయ భాషలను బోధనా భాషలుగా ప్రవేశపెట్టే విషయంలో రాష్ట్రాలు తొందరపాటు తనంతో వ్యవహరించరాదు. తత్ఫలితంగా విద్యా ప్రమాణాలు క్షీణించే ప్రమాదం ఉన్నది.

విభిన్న బోధనా భాషల ద్వారా విద్యా బోధన సాగటంవల్ల పరిధివర్గంలో ఏకాకితనం ప్రబలుతుంది, జాతీయ సమైక్యతకు అవరోధకరం.

ఆంధ్రపత్రిక కార్యాలయానికి ప్రావ్దా ప్రతినిధులరాక

అన్ని దుకాణాలకూ కనీస వేతన నిర్ణయం సాధ్యం కాదు

కార్మిక మంత్రి ప్రకటన: దుకాణాల బిల్లుకు శాసన మండలి ఆమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 23: ఆంధ్రప్రదేశ్ దుకాణాల చట్టం రాష్ట్ర శాసన సభలో ఆమోదించిన విధంగానే రాష్ట్ర శాసన మండలిలోనూ ఇటీవలే ఆమోదించబడినది. ప్రతిపక్ష సభ్యుల సవరణలు వీగిపోయినవి. ఉపాధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు అధ్యక్షస్థానంలో ఉన్నారు.

కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి బిల్లును సభలో ప్రవేశపెడుతూ దానియొక్క ఉద్దేశ్యాలను వివరించారు. బిల్లుపై చర్చ ప్రారంభిస్తూ శ్రీ ఎస్. పోచయ్యాలు (సెక్షన్ డెమోక్రెట్) సవరణల ఉద్యోగాలకు రక్షణ పరంగా పనిచేస్తున్నట్లుగా ఉండాలన్నారు. శ్రీయుతులు టి. కనకరాజు (కాంగ్రెసు), పై. సి. రంగారెడ్డి (జనసంఘ) ఎర్రం సత్యనారాయణ, ఎస్. రామకృష్ణయ్య ఆర్కిడ్‌ఖాన్, చిన్న చన్న సుబ్బలు మొదలైన్నవి టికీ, యీ బిల్లును తీసుకొనిపోవటం చట్ట మాత్రం హర్షాన్ని వెలిబుచ్చారు.

శ్రీ దారవు గోవిందరాజులు (కమ్యూ) బిల్లును ఇంకా మెరుగుపరచవలసిన్నారు. ప్రతిపక్ష వాదులు శ్రీ పిల్లుట్లు మొదలయిన్నవి, యిది మంచి బిల్లు అనీ, రాష్ట్రపు అవసర పుష్కలమైనదనీ ఉద్యోగులకు రక్షణ నిచ్చేదంగా తీర్చాలనీ అన్నారు. కార్మికశాఖమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి సభ్యుల సూచనలు లుమ్మా, తాయిలాది సభ్యులు, బిల్లుపుప్రకటించినందుకు, కృతజ్ఞత తెలుపుతూ అన్ని దుకాణాలకు కనీస వేతనాలు చెల్లించటం సాధ్యం కాదన్నారు. బోనస్ విషయమై పారిశ్రామిక తగవుల చట్టం క్రింద తెల్పాలని కోరవచ్చని, ఒక సభ్యుడు రాష్ట్రేతర ప్రాంతంలో ఉన్నా ఇక్కడ పనిచేస్తే వారి శాఖ ప్రతినిధి అందుకు బాధ్యుడనీ కోర్టు ఉత్తరువులద్వారా, ఉద్యోగులకు రక్షణ కల్పించవచ్చునీ చెప్పారు. ప్రభుత్వం చట్టం క్రింద చేసే నిబంధనల పకర్యుందీగా చేస్తుందని, అత్యవసరమైనప్పుడు తన విశేష అధికారాలు ఉపయోగించనీ అన్నారు. రెండు మూడు సవరణల తర్వాత బిల్లును సభవారు ఆమోదం తెలిపారు.

సభ ఫిబ్రవరి 28 వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు వాయిదా పడింది.

కొత్తది! చారలు గల టూత్‌పేస్టు!

సిగ్నల్

క్రిమినిరోధక ఎఱ్ఱ చారలు గలది

మీ నోరంతటినీ శుభ్రంగా వుంచుతుంది!

1 మీ పళ్లను శుభ్రపరుస్తుంది 2 మీ నోటి ఊపిరిని తాజాగా వుంచుతుంది

ఎఱ్ఱచారల్లో హెక్సాక్లోరోఫీన్ వున్నది

క్రిమి నిరోధక ఎఱ్ఱచారలుగల సిగ్నల్ టూత్‌పేస్టు మీ నోరంతటినీ శుభ్రంగా వుంచుతుంది! ఎఱ్ఱచారలుండు హెక్సాక్లోరోఫీన్ గలదు, సిగ్నల్ మీ పళ్లను శుభ్రపరుస్తుంది కూడా.....చారలోని హెక్సాక్లోరోఫీన్ మీ నోట ఊపిరిని తాజాగా వుంచుతుంది. ఎందుకనగా హెక్సాక్లోరోఫీన్ కూడ దుర్గంధమును కలిగించే క్రిములను నాశనం చేయగల్గి నోరంతటినీ శుభ్రంగా వుంచుతుంది! ఎఱ్ఱచారలుండు పళ్ళ పదార్థం, ఆశ్చర్యకరమైన సిగ్నల్ మీ నోరంతటినీ పరిశుభ్రంగా వుంచుతుంది. సిగ్నల్ లో ఉండని ఎఱ్ఱచారలు, జాగరూకతగా మీ పిల్లవాడి చేతి వేళ్ళు, మరుగు, మునుపు నిల్చి వుంటాయి

సిగ్నల్ మీ పళ్లను మరియు నోరు ఊపిరిని శుభ్రపరుస్తుంది

Signal

THE RED STRIPE COATED MEDICATED DENTIFRICE

రిజిస్టర్డ్. 1G.28.140 TL

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ యొక్క విశిష్టమైన ఉత్పత్తి



కొని చెలరేగే పెద పేరం

చక్కగా, ఆకర్షణీయంగా, ఎక్కువ సేపు నిలిచేట్లు తయారైనవి. అనేక విధాల సేవచేస్తాయి. తేలిగ్గా తుడ్చి దిట్టమైనవి. సరసమైన ధరల్లోనే లభిస్తాయి. సుఖంగా దాచదగ్గవి. ప్రతి భాగం బాల్చి గట్టి పర్యంతవి. త్రుప్పు, పగుళ్లు పొందకుండా దీర్ఘాయువుతో పొందికగలవి. పింక్ల తరహాది. మెరుగు, మునుపు నిల్చి వుంటాయి

చిత్రములు గల మా కేటలాగును వ్రాయండి

CHALLENGE ENGINEERING WORKS
P.O. BOX 2304, CALCUTTA-1.

BANITT-56

టాటా ఎగ్రికో పనిముట్లు

మీ శ్రేష్టమైన బేరము

నలుబది సంవత్సరములనుండి ఎగ్రికో మేలైన వ్యవసాయపు పనిముట్లను తదితరమైన ఆవశ్యక సాధనాలు అనగా పారలు, పాఱలు, గడ్డపాఱలు, బీరక్లు, గునపములు, సుత్తులు, గని తొగ్గును కొట్టే యంత్రము వుపయోగించే సాధనములు. బ్లార్డ్ రేకులు తయారగుచున్నవి. ఈ పనిముట్లన్నిటిని యోగ్యమైన టాటా కార్బను స్టీ తయారుచేయుదురు.

నలుబది సంవత్సరముల అనుభవము, నవీన వర్ధకులతో ఒక్కుమ్మడిగా చేయు ఉత్పత్తి మరియు ప్రతి అడుగు కచ్చితమైన శంఖుల్ళు, ఉత్పత్తికేతికి నిండిన నాణ్యము మరియు మన్నిక. ఎగ్రికో పనిముట్లకు పూరి అగుచున్నవి. ఎగ్రికో పనిముట్ల మన్నిక ఇతర పనిముట్ల కన్న హెచ్చు గనుక. వీటిని కొనిన హెచ్చు కీర్తులు.

మీరు దగ్గరలేని మీ ప్రాంతమునందున్న మా బ్రాంచ్ ఆఫీసుకు వెళ్ళినచో వారు సంతోషముతో మీకు కావలసిన పనిముట్లను సరఫరా చేయుటకు సిద్ధపడుదురు.

TATA AGRICO 1966

ఎగ్రికో

ది టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్ వారి ఒక విభాగము, జంషెడ్‌పూరు.

హెడ్ సేల్స్ ఆఫీసు: బి-బి, నేతాజీ సుభాష్ రోడ్, కలకత్తా-1.

బ్రాంచ్ ఆఫీసులు: బొంబాయి, న్యూ ఢిల్లీ, మద్రాసు, నాగపూర్, కాన్పూర్, అలంధర్ సిటీ, విజయవాడ, సికింద్రాబాద్.

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. ఫాల్గుణ శుక్లపక్షము
1966 సం. ఫిబ్రవరి 24 గురువారం
గురుఋతు శిశిర : రా. 1–9; రేపటి రా. 12–[illegible]
సూర్యోదయం: ప. 11–14 మొదలు 1–0 వరకు
1966 సం. ఫిబ్రవరి 25 శుక్రవారం
శుక్రఋతు శిశిరం : రా. 2–37; లక్షిని రా. 2–[illegible]; సూర్యోదయం: రా 10–05 మొ. 11–49 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరుకోయిని యొరరించిన
తరువాత యాత్రియము లేవ మనంబునకును దా
కొయిలను పని పేయుకునికి
మాయలును పరమ ధర్మపథములకెల్లన్.
(మహాభారతము

శ్రీ విశ్వావసునామ సం. ఫాల్గుణ శుక్ల తదియ
గురువారం

ఎస్. జి. టి. లకు కరవుభత్యం

—:o:—

కరవుభత్యం హెచ్చింపు కోసం రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది ఆందోళన చేస్తూనే ఉంది. ఈ ఆందోళన సంగతి ఎట్లా ఉన్నా, ప్రభుత్వం వీరివట్ల సానుభూతి లేకుండా మాత్రం వ్యవహరించడంలేదు ఏదో విధంగా తోచినంతలో భత్యాలను పెంచడమేగాక, కొన్ని కొన్ని సౌకర్యాలను కూడా కల్పిస్తున్నది. ఈ సౌకర్యాలు కొన్ని డబ్బు రూపేణాగాక, తదితరమైన విధాలుగా జరుగుతున్నందువల్ల కాటి వలన లాభం లాభంగా కనిపించకపోవచ్చు. అంతమాత్రం చేత అవి సౌకర్యాలు కాకుండా పోవు. పోతే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సిబ్బంది తాలూకు వివిధసంఘాలు, సమకూరుస్తున్న కరవుభత్యాన్ని ముందు మద్రాసు రాష్ట్రంలో ఇస్తున్న స్థాయికి, ఆతర్వాత క్రమంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న స్థాయికి పెంచాలని కోరుతున్నాయి. ముందు మద్రాసు రాష్ట్రంలో ఇస్తున్న పద్ధతిలో, స్థాయిలో కరువుభత్యం ఉండాలని ఈ సంఘాల ప్రతినిధులు అంటున్నారు. దేశంలో ధరలు ఉన్న స్థాయిని బట్టి వీరి కోరికలో అసమంజసం ఉన్నదని అనడానికి కూడా వీలులేదు. ఆ రాష్ట్రాలు అట్లా ఇస్తున్నాయిగనుక, మాకు కూడా అదే విధంగా ఇవ్వవలసిందని కోరడం సిబ్బందికి సహజం.

కాని యిక్కడ ఒక్క విషయాన్ని పట్టించుకు చూడవలసి ఉంది. మద్రాసు ప్రభుత్వం మన రాష్ట్రంకంటే ఆర్థికంగా అభివృద్ధి చెందిఉంది. అందువల్ల వారు దేశానికి తగువిధంగా కరవు భత్యం ఇవ్వగలుగుతున్నది. వారు ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి కూడా ఆలోచించకుండా మద్రాసు రాష్ట్రంతో పోటీ పడడం కూడా భత్యం ఇవ్వాలని సిబ్బంది పట్టుబట్టడంలో హేతువు కనిపించదు.

ఇప్పుడు సిబ్బంది పోరుతున్న ప్రకారం కరవు భత్యాన్ని పెంచితే రాష్ట్ర ప్రభుత్వం [illegible] 6 కోట్ల రూపాయలను [illegible] తాలూకాలక్రింద ఖర్చు పెట్టవలసివస్తుంది కేంద్రం అంత మొత్తం ఏమీ ఇవ్వకపోతే ఇబ్బంది తప్పదు. రాష్ట్రాల స్థితి గతులు పరిశీలించి, నాల్గవ ఫైనాన్స్ కమిషన్ వారు కూడా ఇటువంటి నిర్ణయం చేయడం అవసరం అన్నారు. ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రం కంటే ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సిబ్బంది పట్టుబట్టడంలో హేతువు కనిపించదు.

ఇటువంటి పరిస్థితిని మనస్సులో పెట్టుకొనే కేంద్ర ఆర్థిక మంత్రి ప్రభుత్వం డబ్బు ఖర్చు విషయంలో ఈ అభివృద్ధి విషయాన్ని కూడా మనస్సులో పెట్టుకోవలసి ఉన్నదని పార్లమెంటులో, ఇటువంటి సమస్యా పర్యవసానం వచ్చినప్పుడు విశదంచేసి ఉన్నారు. అంతేగాక, అయిన ఇంకో ముఖ్యవిషయాన్ని కూడా తెల్పారు. ప్రభుత్వోద్యోగులు ఉన్నారంటే వారికి కొంతవరకైనా రక్షణ ఉన్నదని, ఈ రక్షణ కూడా లేని వారు దేశంలో చాలామంది ఉన్నారనిలన్నారు. ఈ విషయం ఒక్క కేంద్రస్థాయిలోనే గాక, దేశం అంతకూ అనుపర్తిస్తున్నది. ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం ఉన్నదంటే, పరిమితమైన దృష్టితో గాక, రాష్ట్రం అంతనూ దృష్టిలో పెట్టుకొని చూడవలసి ఉంటుంది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సిబ్బంది కోరికలను తీర్చడానికి ఎంతమాత్రం వైముఖ్యాన్ని చూపడం లేదు తన ఆర్థిక స్తోమతుకు లోబడి ఆ కోరికలను సాధ్యమైనంతవరకు తీర్చడానికి సిద్ధపడుతున్నది. ఈ విషయాన్ని బడ్జెట్ ప్రతిపాదన సందర్భంలో ఆర్థిక మంత్రి శ్రీ చెన్నారెడ్డియే కాక, ఆ తర్వాత ముఖ్యమంత్రి కూడా విశదం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సిబ్బంది ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రుల ఈ సానుభూతిని కోల్పోకూడదు కోరికలు, వాటిని గురించిన మంతనాలు అంటూ సాగుతున్నప్పటికీ, ఇటు ప్రభుత్వం, అటు సిబ్బంది ప్రతినిధులూ ప్రస్తుత పట్టు విడుపులకిలోగి వ్యవహరించాలి. ఇప్పుడు ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి కూడా ఆలోచించకుండా మద్రాసు రాష్ట్రంతో పోటీ పడడం ఇవ్వాలని సిబ్బంది పట్టుబట్టడంలో హేతువు కనిపించదు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సిబ్బంది ప్రతినిధులు అంటున్నారు. దేశంలో ధరలు ఉన్న స్థాయిని బట్టి వీరి కోరికలో అసమంజసం ఉన్నదని అనడానికి కూడా వీలులేదు. ఆ రాష్ట్రాలు అట్లా ఇస్తున్నాయిగనుక, మాకు కూడా అదే విధంగా ఇవ్వవలసిందని కోరడం సిబ్బందికి సహజం.

కాని యిక్కడ ఒక్క విషయాన్ని పట్టించుకు చూడవలసి ఉంది. మద్రాసు ప్రభుత్వం మన రాష్ట్రంకంటే ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నది. అందువల్ల దేశానికి తగువిధంగా కరవు భత్యం ఇవ్వగలుగుతున్నది. వారు ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి కూడా ఆలోచించకుండా మద్రాసు రాష్ట్రంతో పోటీ పడడం ఇవ్వాలని సిబ్బంది పట్టుబట్టడంలో హేతువు కనిపించదు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సిబ్బంది ప్రతినిధులు అంటున్నారు. దేశంలో ధరలు ఉన్న స్థాయిని బట్టి వీరి కోరికలో అసమంజసం ఉన్నదని అనడానికి కూడా వీలులేదు. ఆ రాష్ట్రాలు అట్లా ఇస్తున్నాయిగనుక, మాకు కూడా అదే విధంగా ఇవ్వవలసిందని కోరడం సిబ్బందికి సహజం.

కాని యిక్కడ ఒక్క విషయాన్ని పట్టించుకు చూడవలసి ఉంది. మద్రాసు ప్రభుత్వం మన రాష్ట్రంకంటే ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నది. అందువల్ల దేశానికి తగువిధంగా కరవు భత్యం ఇవ్వగలుగుతున్నది. వారు ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి కూడా ఆలోచించకుండా మద్రాసు రాష్ట్రంతో పోటీ పడడం ఇవ్వాలని సిబ్బంది పట్టుబట్టడంలో హేతువు కనిపించదు

సస్యరక్షణ సమస్య పరిష్కార ప్రాముఖ్యం

అఖిలభారత శిక్షణ శిబిర ప్రారంభోత్సవంలో శ్రీ డి.వి. రెడ్డి వివరణ

విజయవాడ, ఫిబ్రవరి 23: నాల్గవ పంచవర్షప్రణాళికా కాలంలో సస్యరక్షణ, అత్యధిక ప్రాముఖ్యత సహించగలదనీ, అందుకనే వచ్చేపంటపర్యంతమునుండి దేశమంతటా సస్యరక్షణ ప్రతి యకరంభూమిలో అధికోత్పత్తిసాధన కార్యక్రమం ప్రవేశపెట్టబడుతోందని యీ ఉదయం యిక్కడ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగిన అఖిలభారత సస్యరక్షణ శిక్షణ శిబిర ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన భారత ప్రభుత్వ విస్తరణ కమిషనర్ శ్రీ డి. వి. విశ్వనాథరెడ్డి ప్రకటించారు.

ప్రతియకరంలోను 10 టన్నుల పంట అధికంగా పండించాలని, ఆ విధంగా 5 లక్షల యకరాలలో మొత్తం 50 లక్షల టన్నుల అహార ధాన్యాలు అధికంగా ఉత్పత్తి అవుతుందని అంచనా వేయబడిందని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్ యీ కార్యక్రమాన్ని భారీఎత్తున నిర్వహించ సంకల్పించిందని ఆయన విశదీకరించారు.

ఈ శిక్షణ శిబిర ప్రారంభోత్సవానికి దేశంలోని అన్ని రాష్ట్రాలనుండి వ్యవసాయ శాఖ ఉద్యోగులు, పరిశోధన సంస్థల ప్రతినిధులే కాక కొన్ని వ్యాపార సంస్థల ప్రతినిధులు కూడ హాజరైనారు. నాలుగురోజులపాటు జరిగే యీ శిక్షణ తరగతులలో అన్ని రాష్ట్రాలనుండి సుమారు 90 మంది సస్యరక్షణ శాఖ ఉద్యోగులు శిక్షణ పొందుతారు. 5 వ రోజు కృష్ణా, గుంటూరు పశ్చిమ గోదావరి జిల్లాలలో వరి పంటను, ఆ పంటను రక్షించటానికి జరుగుతున్న కార్యక్రమాన్ని వీరు పరిశీలిస్తారు.

ఖుదూస్ ప్రారంభోపన్యాసం

రాష్ట్ర సస్యరక్షణ అధికారి శ్రీ ఎస్. శ్రీనివాసన్ స్వాగతం పలికారు. విజయవాడ మున్సిపల్ చేర్మన్ శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ యీ శిక్షణ తరగతులకు ప్రారంభోత్సవం చేస్తూ "గత పది సంవత్సరాలనాడు ఆంధ్రప్రదేశ్‌లో రైతులు వ్యవసాయశాఖవారు చేసే సూచనలను గమనిస్తూ వారి సలహా ప్రకారంఅధికోత్పత్తి సాధించటానికి శాస్త్రీయ పద్ధతులు అవలంబించటంలో ముందంజ వేస్తున్నారు. భూమి ఎంత సారవంతమైనదైనా, పంట ఎంత అధికంగా ఉత్పత్తి చేసినా పండిన పంట దెబ్బతినకుండా రక్షించుకోలేకపోతే చేసిన కృషిఅంతా వృథా అయిపోతుంది. ఈ విషయాన్ని గుర్తించి భారత ప్రభుత్వంవారు 1945 లో నియమించిన కమిటీవారు తెగుళ్లను, జబ్బులనుండి అదీనంలోపెట్టి పంట దెబ్బతినకుండా కాపాడవీలైనంత ఎక్కువగా పంటను ఉత్పత్తి చేయ కావాలని సూచించారు. ఈ తెగుళ్లు జబ్బుల మూలకంగా, క్రిమి కీటకాదులు కలిగించే నష్టం మూలంగా దేశానికి ఏటా 1000 కోట్ల రూపాయల ఆహార ధాన్యాలు నష్టం అయిపోతున్నాయని అంచనా. ఈ నష్టం నివారించుకోగలిగితే ఆహార ధాన్యాల దిగుమతులను తగ్గించుకోగలం. వరి ధాన్యం పండించటంలో దేశంలోని కల్లా ఆంధ్ర దేశం గర్వకారణమైన స్థానం ఆక్రమించుకుంది. ఈ శిక్షణ తరగతులను ప్రారంభించటానికి చుట్టూ వరి పండించే భూములున్న విజయవాడ పట్టణంకంటే అదునైన ప్రాంతం మరొకటి లేదు. అన్నారు. భారత ప్రభుత్వ సస్యరక్షణ ప్రతినిధులు శ్రీ హెచ్. ఎల్. బాటా వందన సమర్పణ చేశారు.

శ్రీ డి విశ్వనాథరెడ్డి ప్రసంగం

భారత ప్రభుత్వ విస్తరణ కమిషనరు శ్రీ డి. విశ్వనాథరెడ్డి తమ అధ్యక్షోపన్యాసంలో సస్యరక్షణ కార్యక్రమానికి కేంద్రం విజయవాడ పట్టణం. ఈ పట్టణానికి చుట్టుప్రక్కల పండించే ప్రతి పంటకు సస్యరక్షణ రక్షిత జరుగుతోంది. రైతులుకూడ తమ పంటలను జబ్బులనుండి రక్షించుకోవాలని ఎంతో ఆదుర్దాతో ఉన్నారు.

"మొట్ట మొదటిసారిగా జరిగే యీ శిక్షణ తరగతులు యీసమయం విరివిగా జరిగే శిక్షణ తరగతులకు మార్గదర్శకంగా ఉండగలవు. ఇటీవల కొంతకాలంగా సస్యరక్షణ కార్యక్రమం ప్రాముఖ్యతలోకి వచ్చింది. పొలాలలోని పంటలను గాని, దానిని నిల్వ చేసిన చోటగాని దాన్ని రక్షించుకోటం ఎంతైనా అవసరం. ఈ విధమైన సరైన రక్షణ లేకపోవటంవల్ల దేశానికి ఎంత నష్టం కలుగుతుందో అంచనా వేయటం కష్టం. సరైన అంచనాలు లేవు. 1959 లో భారతప్రభుత్వం వారు ప్రత్యేకమిటీని నియమించారు. వారు కూడ సరైన అంచనాల సేకరించే విధానాన్ని రూపొందించలేకపోయారు. అందువల్ల అంచనాలు విభిన్నంగా వున్నాయి. ఒక పరిశోధన సంస్థలో 80% నష్టం అవుతున్నదని అంచనా వేశారు. అంటే రైతులకు దక్కింది 1% అన్నమాట. ఇది అలోచించాల్సిన విషయం. ఒక్కొక్కప్పుడు ఒక్కొక్క ప్రాంతంలో పంటపూర్తిగా నష్టపోవచ్చు. ఏదైనాపొలాలలో 1% నష్టం నిల్వ చేయటంలో 5% [illegible] % వరకు నష్టం [illegible] 15% నుండి 25% వరకు నష్టం [illegible] అంచనా. దేశం [illegible] ఆహార కొరత 50 [illegible] నుండి 1 [illegible] టన్నులదాకా అవగా % నుండి 10% ఉంటుందని అంచనా. దీన్నిబట్టి చూస్తే సస్యరక్షణ కార్యక్రమం ఎంత ప్రాముఖ్యమో నిజం అవుతుంది. ఒక్క పొలాలలో తెగుళ్లవల్ల, యితర జబ్బులవల్ల జరిగే నష్టమే 600 కోట్ల రూపాయలుంటాయని అంచనా"

"గత 20, 30 సంవత్సరాలుగా ప్రపంచంలో సస్యరక్షణ శాస్త్రం ఎంతో అభివృద్ధి చెందింది. అనేక మందులు ప్రచారంలోకి వచ్చాయి. క్రిమికీటకాదులవల్ల వచ్చే జబ్బులను జయప్రదంగా ఎదుర్కోగలుగుతున్నాము. అయినా యిటీవల మన ప్రాంతానికి వచ్చిన మిడుతలదండు వల్ల కలిగిన అపార నష్టాన్ని మనమింకా మరవలేద

——o——

వియత్నాంలో స్వేచ్ఛగా ఎన్నికల నిర్వహణ

అమెరికా వ్యతిరేకం కాదని అధికార ప్రతినిధి వివరణ

వాషింగ్టన్, ఫిబ్రవరి 23: ఫలితాలు ఎలా ఉన్నప్పటికీ వాటికి కట్టుబడి ఉంటామని అన్ని వర్గాలు ఒప్పుకొనే పక్షంలో వియత్నాంలో స్వేచ్ఛాయుత ఎన్నికలకు అమెరికా సమ్మతించగలదని వైట్ హౌస్ అధికార ప్రతినిధి బిల్‌మోయర్స్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఎన్నికలు జరగకముందే కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం కల్గించే మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని సూచించి ఉండవచ్చే. సెనేట్ రాబర్ట్ కెన్నెడీకి, ప్రభుత్వానికి నిజమైన అభిప్రాయభేదాలేమీ లేవని ఆయన అన్నారు.

——:o:——

గౌహతి విమాన ప్రమాదంలో ఎనిమిదిమంది మృతి

గౌహతి, ఫిబ్రవరి 23: బార్డర్ విమాన వాణిజ్యసంస్థ సమీపంలో నిన్న సంభవించిన విమాన ప్రమాదంలో చనిపోయినవారి సంఖ్య, హాస్పిటల్‌లో ఇద్దరు గాయాలవలన మరణించటంతో, ఎనిమిదికి పెరిగింది. విమాన శకలాల క్రింద ఇంకా మృతశరీరములేవీ కనబడలేదని పి.టి.ఐ. విలేఖరికి, ఒక అధికారి తెలియజేశారు.

జర్మనీ ఫెడరల్ రిపబ్లికుకు, భారత ప్రభుత్వానికి జరిగిన ఏడు రవాణా సంబంధాల ఒడంబడికపై ఫెడరల్ రిపబ్లికు రాయబారి డాక్టర్ వి. హాకు డొనాల్డ్ (కుడివైపున) భారత ప్రభుత్వం పక్షాన డాక్టర్ నగేంద్రసింగు (రవాణాశాఖ కార్యదర్శి) ఈ నెల 17 న సంతకాలు చేశారు.

శాస్త్ర విజ్ఞాన రంగంలో భారత్-హంగరీ సహకార ఒప్పందం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: శాస్త్ర విజ్ఞాన రంగంలో పరస్పర సహకారానికై భారత్, హంగరీలు నేడు ఒక ఒప్పందం కుదుర్చుకొన్నాయి. రెండేళ్లపాటు అమలులో ఉండే ఈ ఒప్పందం క్రింద, ఉభయ దేశాలు శాస్త్రవేత్తలను పంపించుకోవటం, సాంకేతిక గ్రంథాలు, శాస్త్ర విజ్ఞాన పత్రాలు, ఫిల్మ్‌లను ఇచ్చిపుచ్చుకోవటం జరుపుతాయి.

భారత ప్రభుత్వం తరపున విద్యామంత్రి శ్రీ చాగ్లా, హంగరీ తరపున డాక్టర్ ఎంజ్రీ రోస్టా ఒప్పందంపై సంతకాలు చేశారు.

బ్యూ అరబ్ రిపబ్లికు, తూర్పు జర్మనీ, బ్రిటన్, పశ్చిమ జర్మనీలతో భారత్ ఇట్టి ఒప్పందాలను ఇదివరకే కుదుర్చుకొన్నది.

యుగోస్లావియాతో ఇట్టి ఒప్పందంపై త్వరలో సంతకాలు చేయటం జరగనున్నది. పోలెండ్, చెకోస్లవేకియాలతో ఒప్పందాల ముసాయిదాలను ఆమోదించటం జరిగింది.

భారత్—హంగరీ సహకార ఒప్పందం క్రింద ముగ్గురేసి సభ్యులతో కూడిన శాస్త్రవేత్తల ప్రతినిధి వర్గాలను ఉభయ దేశాలు పరస్పరం పంపుకొంటాయి.

కలకత్తా లోకల్ రైళ్లకు అవరోధం

పట్టాలకు అడ్డంగా ఆహారోద్యమ ప్రదర్శకుల బైఠాయింపు ఫలితం

కలకత్తా, ఫిబ్రవరి 23: తూర్పు రైల్వేలోని సీల్దా—బన్‌గాం సెక్షన్‌లో అనేక చోట్ల ప్రదర్శకులు రైలుకి అడ్డంగా తిష్ఠ వేసి ఉండటం మూలంగా కలకత్తా మరియు సమీప ప్రాంతాలకు (సబర్బన్‌కు) చెందిన రైళ్ల రాక పోకలకు తీవ్ర విఘాతం కలిగిందని, నేడు అధికార ప్రకటన ఒకటి తెలియ జేసింది.

ఈ సెక్షనులోని, 5 అప్, డౌన్ రైళ్లు, ప్రదర్శకులు మార్గావరోధం కల్పించటం వలన, వాటినిర్ణీత కేంద్రాలకు చేరుకోలేక పోయినవి.

ఎక్కువగా యిక్కడికి 40 మైళ్లలో ఉన్న లోకనగర్ వద్ద ప్రదర్శకులు అధిక సంఖ్యలో గుమికూడారు.

రైలు బాటపైన రైళ్లు రాకుండా, ప్రదర్శనలు పెద్ద అడ్డంకులను పెడుతున్నట్టు, రైల్వే అధికారులు తెలియజేశారు.

నిన్న 500 మంది దాకా, విద్యార్థులు యితరులు, బన్‌గాం వద్ద రైలు మార్గంపై తిష్ఠ వేసి, సీల్దా—బన్‌గాం సెక్షనులో 8 గంటలసేపు రైళ్ల రాకపోకలకు అవరోధం కల్గించారు.

గత వారం పశ్చిమ బెంగాల్‌లోను అనేక ప్రాంతాల్లో, పోలీసు కాల్పులలో మరణించిన ముగ్గురు వ్యక్తుల గౌరవార్థం విద్యార్థులు, మృతవీరుల స్మారక దినం జరిపారు.

పోలీసు కాల్పులపై న్యాయ విచారణ జరపాలని గట్టిగా కోరారు. బసీర్ హాట్ బదూరియాలలోను తదితర ప్రాంతాల్లో పోలీసుల మితిమీరిన చర్యలను గర్హించారు 24 పరగణాల జిల్లాల్లో బారాసీత్ వద్ద ఒక ప్రభుత్వ బస్సుకు ఒక గుంపు నిప్పు ముట్టించారు. వెంటనే, నిప్పును ఆర్పివేయటం జరిగింది. బస్సు కొద్దిగా పాడయింది.

ఈ సందర్భంలో పోలీసులు 15 గురిని అరెస్టు చేశారు.

దేశమంతటా ఆయుర్వేదవైద్యశాలలు

ప్రణాళికా ఉపసంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: దేశమంతటా ఆయుర్వేద వైద్యశాలలూ, వైద్య కేంద్రాలూ ఏర్పాటు చేయాలని ఆయుర్వేద తదితర వైద్య విధానాలపై ఏర్పాటు చేయబడిన ప్రణాళికా సంఘ ఉపసంఘం సిఫార్సుచేసింది.

ఆయుర్వేద, యూనానీ, సిద్ధ, హోమియోపతి ప్రభృతి ఔషధ రంగాలలో నిపుణులు సభ్యులుగావున్న యీ ఉపసంఘం గతవారం యిక్కడ రెండు రోజులపాటు ప్రణాళికా సంఘం సభ్యుడైన ప్రొఫెసర్ తాకర్ అధ్యక్షతన సమావేశమైంది.

హైకోర్టులో బక్షీ రిట్

జమ్ము, ఫిబ్రవరి 23: అయ్యంగార్ కమిషన్ పదవీకాలాన్ని 1966 జూన్‌వరకు పొడిగిస్తూ రాష్ట్రప్రభుత్వం తీసుకున్న చర్య చెల్లనేరదంటూ జమ్ము కాశ్మీరు మాజీ ప్రధాని బక్షీ ఘులాం మహమ్మద్ నేడు హైకోర్టులో రిట్ దాఖలుచేశారు.

సావర్కార్ పరిస్థితి

బొంబాయి, ఫిబ్రవరి 23: శ్రీ వి.డి. సావర్కార్ ఆరోగ్య పరిస్థితి నేటిరాత్రి మరింతగా క్షీణించినదని ప్రముఖ వైద్యుడు డాక్టర్ వి.ఎల్. సాదే ప్రకటించారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—పారిశ్రామికోత్పత్తిలో గల జబ్బందులు ప్రభుత్వానికి తెలుసునని వాటిని తొలగించటానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తూనే వున్నదని కేంద్ర ఆర్థిక మంత్రి ఒక లిఖిత పూర్వక సమాధానం రాజ్యసభలో తెలియజేశారు.

ఆర్థిక, ఆహారరంగాలలో ప్రభుత్వం వైఫల్యం

శ్రీ అన్నాదురై నిశితవిమర్శ: ప్రజలలో నిస్పృహ ప్రబలితే విప్లవం తప్పదని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:

రాష్ట్రపతి ప్రసంగంపై రాజ్యసభలో తిరిగి నేడు చర్చ జరిగి ఇప్పుడు ప్రభుత్వ ఆహార, ఆర్థిక, భాషా విధానాలను డి ఎం కె నాయకుడు శ్రీ సి ఎన్ అన్నాదురై 50 నిముషాలసేపు తీవ్రంగా విమర్శించారు "ప్రజల నిస్పృహ" తీవ్రమైన విప్లవానికి దారితీయవచ్చునని ఆయన హెచ్చరించారు

స్వాతంత్ర్యం సిద్ధించి 18 సంవత్సరాలయిన తర్వాత కూడా మంచినీటి సదుపాయాలను కలుగజేయాలని పాలకపక్షం సభ్యులే విజ్ఞప్తి చేస్తున్నారని, ప్రభుత్వ విధానాలను ఖండించడానికి ఇంతకంటే మంచి విదర్భనం లేదని ఆయన అన్నారు.

న్యాయ మాత్రాలకు వ్యతిరేకంగా వున్న అత్యవసర పరిస్థితిని వెంటనే రద్దు చేయాలని, ఆయన విజ్ఞప్తి చేశారు.

భాషా సామ్రాజ్య వాదాన్ని విరాటు చేయడానికి జరుగుతున్న ప్రయత్నాల పట్ల తమిళనాడులో నెలకొని వున్న భయ సందేహపూరితమైన వాతావరణాన్ని గురించి శ్రీ అన్నాదురై వివరించారు. ప్రభుత్వం తన భాషా విధానాన్ని గురించి స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. ఏ విధమైన భాషా సామ్రాజ్యవాదాన్ని దక్షిణాది రాష్ట్రాలు, బెంగాల్ సహించబోవని ఆయన హెచ్చరించారు.

మద్రాసులోని హిందీ వ్యతిరేకోద్యమం వెల్లువ పూర్తిగా తగ్గలేదని ప్రభుత్వం తన భాషా విధానాన్ని స్పష్టం చేయనట్లయితే ఆందోళన తిరిగి ప్రారంభం కావచ్చునని తాను అనుకొంటున్నానని ఆయన చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తన విధానాల ద్వారా, సామ్యవాదానికి రూపం లేకుండా చేస్తున్నదని, పెట్టుబడి దారీ విధానంలోని చెడును తీసుకుని సామ్యవాదంలోని మంచిని త్రోసిపుచ్చి" కర్మ ఆర్థిక వ్యవస్థ"ను పుష్టిస్తోందని ఆయన విమర్శించారు.

"స్వాతంత్ర్యం సిద్ధించినాటికి దేశానికి 1800 కోట్ల రూపాయల మేరకు విదేశీరావాదేవీలు వున్నాయి. ఈనాడు ఆ ఋణభారం 3400 కోట్ల రూపాయలకు పెరిగింది. ప్రణాళికలపై 'బ్రహ్మాండమైన' మొత్తాలను ఖర్చు పెడుతున్నప్పటికీ, ప్రభుత్వం ప్రపంచంలోని ప్రతి ప్రాంతానికి "భిక్షాపాత్రను" పుచ్చుకొని బయల్దేరుతోంది. ధరలు పెరుగుతున్నాయి. నిరుద్యోగం ఎక్కువ అవుతోంది. అన్నివర్గాల ప్రజలలోనిస్పృహ, నిరాశ, ప్రమాదకరమైన విధంగా, అధికమవుతోంది. ఇలాంటి పరిస్థితిలో సాంకవర్గం అధికారంలో వుండే అర్హతను కోల్పోయింది" అని శ్రీ అన్నాదురై పేర్కొన్నారు. ఆయన ప్రసంగాన్ని అధికార పక్ష సభ్యులు చాలా శ్రద్ధగా విన్నారు. సమావేశాన్ని మరొక 15 నిముషాల సేపు పొడిగించడం కూడా జరిగింది.

అయిదవ ఉక్కుఫ్యాక్టరీ విశాఖలో నిర్మించాలి

ఈ మేరకు త్వరలో నిర్ణయం తీసుకోవాలని ప్రధాని ఇందిరకు శ్రీ తెన్నేటి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 23: అయిదవ ఉక్కుకర్మాగారం స్థాపన నిర్ణయం సమస్యను కేంద్రప్రభుత్వం సత్వరంగా పరిశీలించి, విశాఖపట్నంలో స్థాపనకు అనుకూలంగా నిర్ణయం చేసుకోవాలని కోరుతూ అయిదవ ఉక్కు కర్మాగారంపై అఖిలపక్ష కార్యదర్శి సంఘం అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి ఒక వర్తమానం పంపారు.

అయిదవ ఉక్కు కర్మాగారం స్థాపన ప్రతిపాదన పెండ్సుపట్టినందు మొత్తము పరిస్థితిని ఆయన వివరిస్తూ లోగడ ఉక్కు మంత్రిగా వున్న శ్రీ పి. జి. బ్రహ్మానందం విశాఖపట్నంలో దాని ఏర్పాటుకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించారని, ఆ తర్వాత పార్టీ సరిహద్దులలో మార్పు జరిగినప్పుడు ప్రజలు ఏమాత్రం తెలియకుండా నదివాలయ సంఘం బదులు హోస్పేట్‌లో దాని నిర్మాణంపట్ల ప్రాముఖ్యాన్ని సూచించిందని, ఈ మార్పు వెక్కు ప్రతిపాదనలకు దారితీసిందని, చివరకు ఈ సమస్యను పరిశీలించిన నిపుణుల సంఘం తన నివేదిక ప్రకటించగా, దాని అమలును నిరవధికంగా వాయిదా వేస్తున్నారని చెప్పారు.

నిపుణుల సంఘం నివేదికను తేలికగా కొట్టిపారవేయడం జరగదని స్టీల్ మంత్రి సుబ్రహ్మణ్యశాస్త్రి నేడు ప్రకటనను శ్రీ విశ్వనాథం ప్రధానమంత్రి దృష్టికి తెస్తూ, దేశఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలోపాటు ఉక్కుకు గిరాకీకూడా పెరుగుతున్నదని, లోగడ ఉన్న కొరతలవల్ల, ఉక్కుపై ఆధారపడి ఉన్న కొన్ని పరిశ్రమలు దెబ్బతింటున్నదని చెప్పారు.

లోక్ సభలో ప్రతిపక్షాల వాకౌట్

ఒక్క కేబినెట్ మంత్రి కూడ సభలో లేనందుకు నిరసనగా:

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: నేడు ఒక్క కేంద్రమంత్రికూడా సభలో హాజరు లేనందున, నిరసనపూర్వకంగా, స్వతంత్రపార్టీ నాయకులు, ప్రొఫెసర్ రంగా, రాష్ట్రపతి ప్రసంగంపై మాట్లాడుతున్న శ్రీ సరసింహారెడ్డి, సహా ప్రతిపక్ష సభ్యులంతా, సభనుంచి నిష్క్రమించారు.

ఈ ఉభయులూకూడ వెళ్లిపోవటానికి ప్రయత్నించారుగాని, ఉపసభాపతి శ్రీ కృష్ణమూర్తి వారు, సభలో ప్రసంగిస్తూన్నది మీరు అని శ్రీ సరసింహారెడ్డికి గుర్తుతెచ్చారు. వెంటనే శ్రీ రెడ్డి ఆగిపోయారు.

అంతకుముందు జనసంఘ సభ్యులు, శ్రీ హుకమ్‌చంద్ కచ్వాయ్ సభలో ఒక్క కేబినెట్ మంత్రికూడా లేరన్న విషయం ఉపసభాపతికి పదేపదే గుర్తుకు తెచ్చారు. బహుశ, ఏ కేబినెట్ మంత్రినైనా పిలుచుకు వచ్చేందుకు డెప్యూటీ చిఫ్‌విప్ శ్రీ మాల్కాపురావు సభనుంచి బయటకు వెళ్లారు.

కొంతసేపటికి, ఏ కేబినెట్‌మంత్రి రానందున, శ్రీ కచ్వాయ్ సభనుంచి నిష్క్రమించారు. ఆయనవెంట, కమ్యూనిస్టు, ప్రజా సోషలిస్టులు తదితర ప్రతిపక్ష సభ్యులు నిష్క్రమించారు.

ప్రతిపక్షాల స్థానంలో ఒక్క అధ్యక్షరంగానారుపూర్తిగా ఉండగా, శ్రీ సరసింహారెడ్డి, తమ ప్రసంగాన్ని కొనసాగించారు.

——:o:——

చైనా ముప్పు ప్రతిఘటన

లోక్‌సభలో శ్రీ కామత్ సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: చైనాముప్పును నిరోధించటంలో భారత్‌కూడా ప్రముఖపాత్ర నిర్వహించాలని ప్రజా సోషలిస్టు సభ్యుడు శ్రీ హెచ్.వి. కామత్ నేడు లోకసభలోకోరారు.

రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ సందర్భంలో ఆయన మాట్లాడుతూ ఈ లక్ష్య సాధనలో బ్రిటన్, రష్యా, అమెరికా, జపాన్‌లతో భారత్ చేతులు కలపాలని సూచించారు.

ప్రపంచమంతటా ప్రజాస్వామ్యం,స్వాతంత్ర్య పరిరక్షణకు భారత్‌కూడా చొరవచూపాలని శ్రీ కామత్ అన్నారు.

స్వతంత్ర సభ్యుడు శ్రీ సరసింహారెడ్డి కూడా చైనా సమస్యను లేవదీస్తూ, ఫార్మోజాతో భారత్ సంబంధాలు మెరుగుపరచుకోవాలని కోరారు.

నేడు జరిగిన చర్చలో ఆహార సమస్య, ఆర్థికయిక పరిస్థితిని గురించికూడా ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది.

పాఠ్యపుస్తకాల సరఫరాలో జాప్యం నివారణకు చర్యలు

రు. 10 లక్షలతో యంత్రాలు కొనుగోలు చేస్తున్నట్టు శాసన పరిషత్‌లో మంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 23: రాగల విద్యా సంవత్సరం నుండి బాధ్యం చేయబడిన పాఠ్యపుస్తకాల సరఫరాలో విద్యార్థులకు అందజేయ బడరాదని నేడు శాసన పరిషత్‌లో రాష్ట్ర మంత్రి శ్రీ బలరాం రెడ్డి హామీ యిచ్చారు.

ప్రభుత్వం వద్ద చాలినంతగా అచ్చు యంత్రసామగ్రి లేనందునే యిప్పుడు పుస్తక ప్రచురణలో ఆలస్యం జరుగుతున్నదని మంత్రి వివరిస్తూ పరిస్థితిని మెరుగు పర్చటానికై 10 లక్షల రూపాయల విలువ గలిగిన యంత్రాలను ప్రభుత్వం కొన్నదనీ, యీ యంత్రాలు త్వరలో రాగలవనీ అన్నారు.

ఉపాధ్యక్షుడు శ్రీ మామిడిపూడి లక్ష్మీకాంతం అధ్యక్షత స్థానంలో ఉన్నారు.

నేడు ప్రశ్నోత్తరాల సమయంలో విద్యా మంత్రి సప్లిమెంటరీ ప్రశ్నలకు జవాబు చెబుతూ హిందీ, యింగ్లీషు, పుస్తకాలు ప్రయివేటు ముద్రణాలయాలకు అచ్చుకై యివ్వటం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ముద్రణాలయ శక్తి పరిమితమై ఉన్నందు వలన 1965—66లో పని త్వరితంగా కొనసాగించాలనే దృష్టితోనూ ప్రయివేటు ముద్రణాలయాలకు యీ పని అప్పగించటం జరిగిందని అయన వివరించారు.

అంతకు ముందు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను సరఫరా చేయటంలో జరుగుతున్న జాప్యాన్ని సభ్యులు విమర్శించారు.

శ్రీ విజయ రామరాజు అడిగిన ప్రధాన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ 1958—59 లో మొదటిసారిగా రీడర్—5 పుస్తకంలో జాతీయం చేసే కార్యక్రమం ప్రారంభమైందని అన్నారు. అటు తర్వాత పాఠ్య పుస్తకాలు జాతీయం చేయటం క్రమంగా ఏడవ తరగతి వరకు విస్తరించబడిందని మంత్రి అన్నారు.

పాఠ్య పుస్తకాలు జాతీయం చేయటం నుండి 1958—59లో వచ్చిన 114793 రూపాయిలు ఆదాయం, 1964—65లో 4167645 రూపాయిలకు పెరిగిందనీ, 1965—66లో యీ ఆదాయం 5045215 రూపాయిలనీ మంత్రి అన్నారు.

మెడికల్ రిజిస్ట్రేషన్

హోమియోపాతికు డాక్టర్లుగా రిజిస్ట్రేషను కొరకు హిందీ లేకఇంగ్లీషులో మాకు వ్రాయండి.

Board of HomeopathicPractitioners, Punjab Fazilka [Punjab]

భారత ప్రభుత్వము ఆర్థిక మంత్రిత్వ శాఖ (ఖర్చు పద్దుల విభాగము కాస్ట్ అకౌంట్స్ బ్రాంచి)

కాస్ట్ అకౌంటెన్సీలో శిక్షణ పొందుటకు అభ్యర్థులు కావలెను. వయస్సు : 1.3.66 నాటికి 25 లోపు వుండవలెను. పొడుగుదూరిమితి 3 యేండ్ల వరకు మెట్రిక్యులేషన్ కుల ముగ/తెగల అభ్యర్థులకు సడిలింపబడును. అర్హతలు : గుర్తింపబడిన యూనివర్సిటీనుండి కామర్సు, సైన్సు లేక అర్థశాస్త్రంలో ఫస్ట్ క్లాస్ డిగ్రీ (లేక దాని సెకండ్ క్లాస్ డిగ్రీ—మొత్తం మీద 55% మార్కులు రావాలి. షెడ్యూల్డు కులముల/తెగల అభ్యర్థులకు సెకండ్క్లాస్ మరియు మొత్తముమీద 50% మార్కులు వుండవలెను) లేక ఇండియన్ కాస్ట్ (యు. కె) ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ & వర్క్స్ అకౌంట్స్ వారియొక్క ఇంటర్మీడియేట్ పరీక్షయందు ఉత్తీర్ణత పొందవలెను. జీతం : శిక్షణకాలంలో రూ.స్టిపెండు నెలకు రు.175

వివరములు : కలకత్తా యందు ఆర్థిక మంత్రిత్వశాఖ వారిచే స్థాపించబడిన కాస్ట్ అకౌంట్స్ శిక్షణ పాఠశాలలో శిక్షణ పొందుటకు ఎంపికగు షెడ్యూల్డు కులముల మరియు షెడ్యూల్డు తెగల అభ్యర్థులతో కూడి మొత్తం 25 మంది అభ్యర్థులు ఎన్నుకొనబడుదురు. శిక్షణకాలం సుమారు 2 యేండ్లు. శిక్షణ విజయవంతముగా పూర్తి అయిన తరువాత అభ్యర్థులను ప్రభుత్వ లేక ప్రభుత్వ యాజమాన్య సంస్థలయందుఖాళీగనున్నఉద్యోగములందునియమింపబడుటకుప్రయత్నించబడును. కానిఉద్యోగము నకు హామీయుపన్నత్రాసుకుఇవ్వబడవు. ప్రభుత్వ ఉద్యోగములందు పనిచేయుచున్న లేక ప్రభుత్వ యాజమాన్య సంస్థలందు పనిచేయుచున్న అభ్యర్థులు తమ అధికారుల ద్వారా దరఖాస్తులు పంపుకొనవలెను. ప్రయివేటు సంస్థలలో పనిచేయుచున్న అభ్యర్థులు ఎన్నుకొనబడ్డచో తమకు అర్హతలను తేలుపుగా తమ యజమానుల నుండి సర్టిఫికేటులు పంపుకొనవలెను. దరఖాస్తుతో సర్టిఫికేట్లకు, పాస్టేమెనియల్సు యొక్క నకళ్లు మాత్రమే పంపుకొనవలెను. వీనిఒరిజినల్సు ఇంటర్వ్యూ సమయంలో చూపవలెను. ఏయన్నుసకు దాఖలా దరఖాస్తుతోనే పంపవలెను. సాధారణముగా మెట్రిక్యులేషన్ సర్టిఫికేటునందు చూపబడిన వయస్సే అంగీకరింపబడును. దరఖాస్తులను అభ్యర్థి సొంత దస్తూరిలో అతని విద్యార్హతలు, అందులో పొందిన డివిజన్ లేక క్లాస్ లేక ఇతర ప్రత్యేక స్థానములు మెట్రిక్యులేషన్ నుండి వివరముగా తెలిపి అందుకు సంబంధించిన మార్కుల పట్టీని కూడా పంపవలెను. మరియు అండర్ సెక్రటరీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్టుమెంటు ఆఫ్ ఎక్సుపెండిచర్‌వారికి న్యూఢిల్లీపోస్టుఆఫీసు నందు చెల్లింపబడునట్లు పొందినరు.2రుక్రాస్ ఇండియన్ పోస్టల్ ఆర్డర్ కూడా పంపవలెను.

ఈ దరఖాస్తులు చీఫ్ కాస్ట్ అకౌంట్స్ ఆఫీసర్, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్టుమెంట్ ఆఫ్ ఎక్సుపెండెచర్, రూమ్ నెం. 10 నేషనల్ ఇన్సూరెన్స్ బిల్డింగ్, IV ఫ్లోర్, పార్లమెంటు వీధి, న్యూఢిల్లీ వారికి 20 మార్చి 1966 తేదీకి చేరునట్లు పంపవలెను. ఆతేదీ దాటివచ్చిన దరఖాస్తులు లేకఅవసరమైన పూర్తి వివరములు లేని దరఖాస్తులు గమనించబడవు. దరఖాస్తు ఫారములు అభ్యర్థులకు త్వరలో తెలియచేయ బడును. ఇంతకు మించి వారితో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు.

DA-29(220)/65

సుప్రసిద్ధమైన ప్లేయర్స్ వారి నాణ్యతకోసం

ప్లేయర్స్ నేవీ బ్లూ తీసుకోండి

మీ ప్లేయర్స్ నేవీ బ్లూ తీసుకొని, ప్లేయర్స్ వారి సుప్రసిద్ధమైన నాణ్యతను అతి సరళమైన ధరలో ఆనందించండి. అవి అతి మృదువు, నిండైన సువాసన, మీకు ఎంతో సంతృప్తినిచ్చే రుచి, కలిగిన అత్యుత్తమమైన సిగరెట్లు.



ఆహార మండలాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

పరిశీలనకై నిపుణులబృందం నియామకానికి కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 : ప్రధాన లక్ష్యం సాధనకు ఉపకరించే పక్షంలో ఆహార ధాన్యాల రవాణాపై మండలాల పద్ధతి లాంటివి ప్రత్యామ్నాయంగా మరో ఏర్పాటుకు లంగీకరించటానికి కేంద్ర ప్రభుత్వం ఏ విధంగాను సంశయించబోదు.

కొరత పరిస్థితిని ప్రైవేటు వర్తకులు లాభార్జనకు వినియోగించుకోవటాన్ని నివారించటం, మిగుల రాష్ట్రాలలో ధాన్యపు నిల్వలను తోడ్పడటం లాంటివే ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యం.

మండలాల పద్ధతికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పరిశీలించి, ప్రభుత్వానికి లేదా నిపుణులు చేసే నిదిత్తం నిపుణుల బృందాన్ని నియమించటం జరుగుతున్నది.

దేశంలోని ఆహార పరిస్థితులపై కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖ రచనూరు చేసిన నివేదికలో పై విషయాలు పేర్కొనటం జరిగింది. ఈ నివేదికను పార్లమెంటు కాంగ్రెస్ సభ్యులకు నిన్న అందజేశారు.

ఆ సమగ్ర నివేదికలో ఇంకా యిలా ఉన్నది:— గత అనుభవాల దృష్ట్యా మండలాల పద్ధతిని తిరిగి పరిశీలించటం అవసరం. అయినా మండలాల రద్దుతోనే కలిగే పరిణామాలను కూడా దృష్టిలో ఉంచుకోవటం అవసరం అవుతుంది. మండలాల రద్దుతో ధాన్యాల పరవరా ప్రైవేటు వర్తకుల హస్తగత మవుతుంది. "ఆగిన కట్టుబిట్టాలు లేకుండా అది సంభవించే పక్షంలో అంత రాష్ట్ర రవాణాపై గుత్త ఆధిపత్యం ద్వారా ప్రభుత్వానికి లభించే కీలక స్థానం తొలగిపోతుంది."

ధాన్యాల రవాణాపై ఆంక్షల వల్ల దేశంలో అసంతృప్తి ఏర్పడింది. మిగిలిన రాష్ట్రాలలోని ధాన్యాన్ని తరుగు ప్రాంతాలకు అందించడం సమగ్రంగా జరగలేదన్న మాట వాస్తవం.

అంతరాష్ట్ర రవాణాపైనా, ప్రైవేటు వర్తకంపైన ప్రభుత్వ ఆంక్షల వల్ల రాష్ట్రాలలో ధాన్యాలు లభ్యం కావటం మెరుగు పడింది.

ప్రభుత్వ ఆహార విధానంలోని మౌలిక మార్గాలు సమగ్రయోచనతో రూపొందించినవి. ధాన్య సేకరణ, పంపిణీల విషయంలో ఆ విధానాన్ని మెరుగు పరచే అవకాశం ఉన్నది.

రానున్న నెలల్లో ఇతోధికంగా గోధుమలను, ముతక ధాన్యాలను కేటాయించే అవకాశం ఉన్నది. ఫిబ్రవరి నెలలో పరవరాలను హెచ్చించటం జరిగింది. ఫిబ్రవరిలో కేటాయింపు జనవరిలోకన్న 2 లక్షల టన్నులు అధికం. ముమ్మందు ఇంకా పెంచాలని పంకిల్పించటం జరిగింది.

ఈ సంవత్సరం బియ్యం సరఫరాలు చాలా తక్కువగా ఉండటం సంభవం. బియ్యం ప్రధానంగా వాడే రాష్ట్రాలు పిలిచినంత పరిమితి మేరకు గోధుమల వాడకాన్ని అలవాటు చేసుకోవటం అవసరం. ప్రజల సహకారం లభించకపోతే ఆ రాష్ట్రాలలో బియ్యం కొరతవల్ల తీవ్రమైన చిక్కులు ఏర్పడ నున్నవి.

1965—66 సంవత్సరానికి ఆహార ధాన్యాల ఉత్పత్తి ఖచ్చితమైన అంచనా, ఈ మాసాంతానికి లభించగలదు. ఈ సంవత్సరపు ఖరీఫ్ పంటలో 93 లక్షల టన్నుల కొరత ఏర్పడ గలదని, అందులో 67 లక్షల టన్నుల బియ్యం కొరత ఉంటుందనీ తాత్కాలిక అంచనా తెలుపుతున్నది.

శీతాకాల వర్షాలు పరిగా కురవనందున రాబోయేటంటలో 1 లక్షం టన్నుల కొరత వుంటుంది.

మొత్తం మీద 1965—66 సంవత్సరంలో ఉత్పత్తి 759 లక్షల టన్నులు వుంటుంది. అంతకు పూర్వం సంవత్సరం ఉత్పత్తి 884 లక్షం టన్నులు. రాబోయే అనుకొంటున్నదానికన్నా మరికొంత తగ్గే అవకాశం వున్నది. ఆ విధంగా మొత్తం కొరత 140 నుంచి 150 లక్షల టన్నుల దాకా వుండవచ్చు.

అమెరికా లవుదార్యంతో 1965—66 ఆర్థిక సంవత్సర కాలానికి 65 లక్షల టన్నుల గోధుమను అదనపు ధాన్యాలను పంపుతున్నది. భారత ప్రజలు అవసరాలు సరిపడినంతగా ఆదనపు సరఫరాలు పంపటానికి కూడా అమెరికా ప్రభుత్వం వాగ్దానం చేసింది.

వచ్చే సంవత్సర కాలంలో కేరళ పూర్తి అవసరాలను సరిపడినంతగా బియ్యం సరఫరా చేయటం సాధ్యపడక పోవచ్చు. మిగిలిన రాష్ట్రాలలో కూడా చిక్కు తప్పదవచ్చు.

పరిస్థితి 70 లక్షల టన్నుల మేరకు తగ్గిపోవటమే ఈ ఇబ్బందులకు కారణం.

ఇప్పటికే వరి ఈ ఏడు అమెరికా నుంచి బియ్యం లభించే అవకాశం లేదు.

పరిస్థితి ఇలా అసంతృప్తి కరంగా పరిణమించినందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధాన్య సేకరణ జరపే అవకాశాలు తెలుపుతున్నవి. మిగిలిన రాష్ట్రాలు అమలు పరచవలసిన ధాన్య సేకరణ పరిస్థితి మేరకు బియ్యం సేకరించవలసిందని నచ్చచెప్పేందుకు యత్నించటం జరుగుతున్నది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 : అఖిలభారత తంతి తపాలాశాఖ సిబ్బందికి జీతాలు పెంచటం వల్ల, పెరుగుతూ ఉన్న జీవన వ్యయానికి అనుగుణంగా ఉండే విధంగా, పెన్షనుకు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

కచ్ ట్రిబ్యునల్ ఎదుట భారత్ వాదన

రాజ్యసభలో స్వరణ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: జెనీవాలోని కచ్ ట్రిబ్యునల్ ఎదుట వాదించేందుకు భారత న్యాయశాఖ తయారుచేసిన కేసు విషయమై భారత ప్రభుత్వం పూర్తిగా సంతృప్తి చెందినదని నేడు రాజ్యసభలో విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ తెలియజేశారు.

కచ్ ట్రిబ్యునల్ ఎదుట వాదించటానికై కేసును తయారు చేసే బాధ్యత అటార్నీ జనరల్ న్యాయ శాఖమంత్రి, న్యాయశాఖ కార్యదర్శి యితర నిపుణులకు అప్పగించటం జరిగిందని శ్రీ బోర్డోలియా అడిగిన ప్రశ్నకు జవాబుగా విదేశాంగమంత్రి తెలియజేశారు.

తాష్కెంట్ ఒప్పందం జరిగిన దృష్ట్యా కచ్ ట్రిబ్యునల్ నుండి కేసును ఉపసంహరించుకొని యిరు పక్షాలు చర్చల ద్వారా కచ్ వివాదాన్ని పరిష్కరించే ప్రయత్నం జరుగుతుందా అని శ్రీ ఖండేకర్ అడిగిన ప్రశ్నకు విదేశాంగమంత్రి సమాధానం చెబుతూ అటువంటివి సాధ్యపడదని తెలియజేశారు.

—:o:—

ఎన్నికలు: ప్రతిపక్షాలు

డాక్టర్ లోహియా భావాలు

లక్నో, ఫిబ్రవరి 23 : కాంగ్రెసును అధికారంలో నుంచి తొలగించటానికి, అన్ని ప్రతిపక్షాలు ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోటం అత్యవసరం అని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు డా॥ రామమనోహర్ లోహియా పేర్కొన్నారు.

జనసంఘ్, కమ్యూనిస్టు పార్టీ అనుబంధ సంఘాలు కూడా, ఎన్నికల విషయంలో కొన్ని ఏర్పాట్లపై ఏకాభిప్రాయం కుదరటానికి అభ్యంతరం వాటిపై గోచరించటం లేదని డాక్టర్ లోహియా తెలియజేశారు. డాక్టర్ లోహియా ఒక పత్రికా గోష్ఠిలో ప్రసంగించారు.

ఎన్నికలు ఒక ఏడాదిలో వస్తున్నా, యింత వరకూ ప్రతిపక్షాలు కాంగ్రెసుపై పోటీ చేయడానికి చేయవలసిన సర్దుబాటు లేక మాత్రం చేయనందుకు, డా. రామ మనోహర్ లోహియా విచారం ప్రకటించారు. ఇటీవల కమ్యూనిస్టుల ప్రాబల్యంలో ఒక వామపక్ష సంఘటన ఏర్పాటుకు జనసంఘ, స్వతంత్ర పక్షాలతో మితవాద సంఘటనకు ఒత్తిడులు వస్తున్నవనీ, దానివలన త్రికోణపు పోటీలు సంభవించి కాంగ్రెసుకు లాభదాయకంగా పరిణమిస్తుందనీ ఆయన అన్నారు.

మధ్య, దూరప్రాచ్యాల్లో సేనలు క్రమంగా తగ్గింపు

బ్రిటిష్ ప్రభుత్వ నిర్ణయం: 1968 నాటికి ఏడెన్ స్థావరం ఎత్తివేత

లండన్, ఫిబ్రవరి 22 :

1968 నాటికి ఏడెన్ స్థావరం నుంచి తమ బలాలను ఉపసంహరించుకొంటామనీ అనుకూల పరిస్థితులు ఏర్పడిన వెంటనే దూరప్రాచ్యం, దక్షిణ ఆసియాలలోని తమ సేనలను తగ్గించగలమనీ బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించింది.

దేశరక్షణపై వచ్చే ప్రకటించిన అధికార పత్రం ఈ వివరాలను పేర్కొన్నది. ఇంకా మరికొంత కాలం పాటు హాంకాంగ్‌లో తగినంతగా స్థానికబలాలను వుంచటం అవసరం కాగలదని, అయితే స్థానిక మార్పుల లోని బలాలను చాలావరకు తగ్గించవచ్చునని ఆ పత్రం పేర్కొన్నది.

పశ్చిమ ప్రాచ్యం, దూరప్రాచ్యాలలోని మిత్ర రాజ్యాల రక్షణకై ఇచ్చిన హామీలను అమలు జరపటం జరుగుతుంది.

1968 నాటి కల్లా ఆడెన్ స్వాతంత్ర్యం పొందబోతున్నది. ఆ మిగుల రక్షణ సేనలను ఉంచటం సమంజసంకాదు. ఏడెన్ స్థావరంలోని బలాలను ఉపసంహరించుకొన్నప్పటికీ, పర్షియన్ సింధుశాఖ ప్రాంతంలోని బలాల సహాయంతో తమ రక్షణ బాధ్యతలు నిర్వహించవచ్చు.

—:o:—

బాంబాయి, ఫిబ్రవరి 22 : ప్రధాన మంత్రి సచివాలయంలో సంయుక్త కార్యదర్శి, శ్రీ సి.పి. శ్రీవాస్తవను ప్రభుత్వ నౌకా సంస్థ మేనేజింగ్ డైరెక్టరుగా నియమించినట్లు నేడు అధికారికంగా తెలియనది.

వీరు తమ కొత్త బాధ్యత, ఈ నెలలోపే కొన్ని రోజుల తర్వాత స్వీకరిస్తారని తెలుస్తోంది.

లక్షణలో లక్నోకు విద్యాశాఖ మంత్రి డాక్టర్ లక్ష్మణ్ షేవ్ కైవ్ శనివారం 10 వ తేదీన భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని దర్శించారు.

ఇండోనీషియాలో సుకర్ణో పైచేయి

జకార్తా, ఫిబ్రవరి 22 : ఇండోనీషియా లక్షణ మంత్రి జనరల్ సుహర్తియన్‌ను బర్తరఫ్ చేయటం ద్వారా అధ్యక్షుడు సుకర్ణో సైన్యంపై తమ ఆధిక్యతను నిరూపించుకొన్నారు.

నిన్న ప్రకటించిన మంత్రివర్గ పునర్నిర్మాణంలో అధ్యక్షుడు సుకర్ణో లక్షణ మంత్రిని తొలగించి, సైనికరక్షణ ప్రధానాధికారి పదవిని రద్దు చేసి యిరవై దళాల అధికారుల పదవులలో మార్పులు చేశారు.

పార్లమెంటు సభ్యుడు అనుసంధాన మంత్రి అయిన శ్రీ అరుడ్జీ కమ్యూనిస్టు వ్యక్తి కేగాక చైనాను తీవ్రంగా విమర్శించే వ్యక్తి. గత అక్టోబరు విప్లవ ప్రయత్నం పిమ్మట పాటశాలల్లో కమ్యూనిస్టు పుస్తకాలను బహిష్కరించిన ప్రాథమిక విద్యామంత్రిని కూడా శ్రీ సుకర్ణో తొలగించారు.

జాతీయ భద్రతా శాఖను, సైనిక దళాల ప్రధానాధికారి పదవిని రద్దు చేయటం ద్వారా అధ్యక్షుడు సుకర్ణో జనరల్ సుహర్తియన్‌ను తొలగించారు. నాలుగు విధాలైన సైనికదళాల అనుసంధాన కర్తగా జనరల్ సుహర్తియన్ పని చేశారు.

లక్షణ భద్రత శాఖను ఆయన వేరు చేశారు. లక్షణ దళాల సంధాన అధికారి పదవి నొక దానిని శ్రీ సుకర్ణో సృష్టించి మేజర్ జనరల్ పర్సునీని నియమించారు.

భద్రతా దళాల మంత్రిగా, సంహారుగా కర్నల్ ఒపీ అనే అధికారిని అధ్యక్షుడు నియమించారు.

ఇండోనీషియాలోని అత్యంత శక్తివంతమైన విభాగం, నిఘా నిర్వేత అయిన సుప్రీం ఆపరేషన్ కమాండ్ (కోటే)కి జనరల్ సుహర్తియన్ ఉప ప్రధానాధికారిగా ఉంటున్నారో లేదో యింకా తెలియదు.

జనరల్ సుహర్తియన్‌తో బాటు నౌకాదళాధిపతి మంత్రి వైస్ అడ్మిరల్ ఎఫ్జీ పూర్వాను కూడా డా. సుకర్ణో తొలగించారు.

పరిపాలనను పటిష్టం చేయటం ద్వారా ఇండోనీషియా విప్లవానికి సేవ చేయటానికే తామీ మార్పులు చేశామనీ, మంత్రి వర్గ నిర్మాణాన్ని ప్రకటిస్తూ డా. సుకర్ణో తెలియజేశారు.

కమ్యూనిస్టులు ఒత్తిడి వలన గాని, పటిష్టమైన విద్యార్థి బృందం ఒత్తిడి వలన గాని తాము యీ మార్పులు చేయలేదని అధ్యక్షుడు ప్రకటించారు.

దేశంలో జౌళి మిల్లుల అభివృద్ధి

మంత్రి శ్రీ మనూభాయ్‌షా ప్రశంస

జైపూర్, ఫిబ్రవరి 22: జవుళి పరిశ్రమలో ప్రపంచంలోని అన్ని దేశాలలోకి భారత్ అగ్రస్థానం ఆక్రమించగలదని, దేశంలో ఇప్పటికి 700 జవుళి మిల్లులు పని చేస్తున్నవనీ, అయిదవ పంచవర్ష ప్రణాళికాంతానికి వాటి సంఖ్య వెయ్యికి పెరుగగలదని, నాణ్యతలో కూడా దేశంలో ఉత్పత్తి అయే ప్రతి వస్త్రాలలో 30 శాతం ప్రపంచంలో అత్యుత్తమశ్రేణి వస్త్రాలకు తులతూగగలదని నేడు భారత వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయ్‌షా, పొద్దార్ నూలు మిల్లులకు యిక్కడ ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు. సభకు రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా అధ్యక్షత వహించారు. దేశ పారిశ్రామికాభివృద్ధిలో జవుళి పరిశ్రమ అత్యంత ప్రాధాన్యం వహిస్తున్నదని వాణిజ్యమంత్రి పేర్కొనారు. ఏ మిల్లు అయినా సరే, సక్రమంగా నిర్వహించబడని పక్షంలో, ఆర్థికంగా క్లిష్ట స్థితిలో ఉన్నప్పుడూగాని ప్రభుత్వం ఆ మిల్లును అవశ్యం స్వాధీనం చేసుకోగలదని కార్మికులకు వాణిజ్య మంత్రి హామీ యిచ్చారు. ఉత్పత్తి ఉపాధి పరిరక్షణ దృష్ట్యా యీ పని చేయటానికి ప్రభుత్వం వెనకాడదని, శ్రీ షా స్పష్టం చేశారు.

భారత్‌తో తయారయిన యంత్రాలతో వాణిజ్యంగా జవుళి పారిశ్రామికులకు మంత్రి ఉద్బోధించారు. మీరు స్వదేశ యంత్రాలను ప్రోత్సహించకపోతే మరెవరు చేస్తారని, జవుళి పారిశ్రామికవేత్తలనుద్దేశించి శ్రీ మనుభాయ్‌షా అన్నారు. జవుళి మిల్లుల అవసరం కోసం ప్రతి పంటకు పరిశ్రమ ప్రోత్సాహం అందించాలని శ్రీ షా సూచించారు.

1965 సంవత్సరంలోను శాంతి సంబంధించి చాల గడ్డుగా గడిచింది. ఈ సంవత్సరం మంచిగా పరిణమించగలదని ఆశిస్తున్నానని అన్నారు. భారత్ పాకిస్తాన్ మధ్య అన్ని సమస్యల పరిష్కారానికి అన్ కెంటుప్రకటన దోహదం చేయగలదని పేర్కొంటూ తాము జరిపే పాకిస్తాన్‌సర్వరుతో ఫలితంగా దీర్ఘకాలిక వాణిజ్య బంధం కుదుర గలదని అనుకొంటున్నామని తెలియజేశారు.

రాజస్థాన్ పారిశ్రామిక ప్రగతి శ్లాఘనీయంగా ఉన్నదని, సంవర్గ ప్రణాళికలవలన ముందు ముందు యీ రాష్ట్రం భారత దేశ ధాన్యాగారం కాగలదని, భారత జవుళి మిల్లుల సంఖ్య అధ్యక్షుడు శ్రీ జి. డి. దేవరాజులు పేర్కొన్నారు.

రాజస్థాన్‌లో విద్యుత్ కొరత తాత్కాలిక మనీ, వచ్చే ఆర్థిక సంవత్సరానికి, 37 మెగావాట్ల అదనపు విద్యుచ్ఛక్తి లభించగలదని యిలా ప్రణాళిక విద్యుచ్ఛక్తి పెరుగగలదు అణు విద్యుత్‌కేంద్రం పని చేయటంద్వారా భిన్న రాష్ట్రాభివృద్ధికి అధికావకాశం అధిష్ఠించనుందని, సభాధ్యక్షులు శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా అన్నారు. రాజస్థాన్‌లోని జవుళి మిల్లుల సంఖ్య 7 నుంచి 14 కు పెరిగిందని, ప్రతి ఉత్పత్తి కూడా నాలుగు 00 నం పెరుగుదలనుంచి, 3 లక్షల పేళ్లకు పెరిగిందని ముఖ్యమంత్రి మీడియాకు. దేశంలో ని ప్రాంతంలోని లభించిన నారే పెట్టుబడి నీరిరుంగలదని పట్టిరు, స్థానికులు రంగాలు రెంటికి సావకాశం ఉన్నదనీ వీరన్నారు. శ్రీ రామనాథ్‌పోద్దార్ అధిపతి ప్రధానం పెరుగుతూ ఈ మిల్లు భారత్‌లో అన్ని మిల్లుల్లోకి అత్యధునికమైనదనీ, రాష్ట్రంలో దీనివలన ప్రతి పన్నిధి ఉత్పత్తి ఇతోధికం కాగలదని పేర్కొన్నారు.

వాడపాలెంలో అగ్నిప్రమాదం

8 ఇళ్లు 20 బస్తాల ధాన్యం

పరశురామప్రీతి

(స్వకీయ విలేఖరి)

అంబాజీపేట, ఫిబ్రవరి 23: కొత్తపేట తాలూకా వాడపాలెం, గ్రామంలో మొన్న మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో ఎనిమిది ఇళ్లు పరశురామప్రీతి అయ్యాయి. 20 బస్తాల ధాన్యం, అగ్నికి ఆహుతి అయింది.

ఒక ఇంటిలో గల విద్యుత్ అగుల్కొన్న కారణంగా ప్రమాదం జరిగినట్లు అధికారులు భావిస్తున్నారు.

అమలాపురం ఫైర్‌స్టేషన్ ఆఫీసర్ శ్రీ జె. వి. వెంకటరాజు సిబ్బందితో వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

బాధితులకు చెందిన ఇళ్లలోని సామానులు కూడా దగ్ధమై పోయాయి.

పంచాయతీ సర్పంచ్ శ్రీ బండారు పెద వెంకయ్య, బాధితుల పునరావాసానికి సహాయ పడుతున్నారు.

ఈ అగ్ని ప్రమాదంలో సుమారు రు.3,000 ల ఆస్తి నష్టం వాటిల్లినట్లు అధికారుల అంచనా.

సహకార రంగంలో బియ్యం మిల్లులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 : జాతీయ సహకార అభివృద్ధి సంస్థ సహకార రంగంలో 500 బియ్యపు మిల్లులను నెలకొల్పనున్నదని నేడు రాజ్యసభలో ఆహార వ్యవసాయ సమాజాభివృద్ధి శాఖల ఉపమంత్రి శ్రీ ఎస్. డి. మిశ్రా తెలియజేశారు.

శ్రీ దేవకీనందన్ నారాయణ్ ప్రశ్నకు, జవాబుగా దేశంలో 40 వేల బియ్యపు మిల్లులుండగా, సహకారంగలో యీ 500 మిల్లులస్థాపనవలన ఉద్యోగాలు గాని, ప్రైవేటు రంగానికి గాని నష్టం ఉండబోదని ఉప మంత్రి పేర్కొన్నారు.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, ఫిబ్రవరి 23 : కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	
2. చస్తి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	
4. పసుపు	80—110
5. కందులు	76— 85
6. ఎర్రకందులు (చిన్నవి)	70— 75
7. పెసలు	83— 88
8. మినుములు	78— 81
9. అలసలు	
10. శనగలు	118—120
11. ఉలవలు	68—70
12. బెల్లము	38—49
13. మిర్చి	190—300
14. చింతపండు	85—150
15. ఉల్లిగడ్డ	17—25
16. గోధుమలు	125—135
17. ఎర్ర గోధుమలు	117—120
18. మక్క గోధుమలు	116—120
19. కుసుమలు	89— 91
20. నువ్వులు	150—180
21. ఇలాతి పలుకుచిన్నది	134—135
22. ఇలాతిపలుకు పెద్దది	184—188
23. ఆముదాలు	108—110
24. ప్రత్తి గింజలు	64—65
25. మంచినూనె	
26. పెద్ద కందిపప్పు	107—10
27. చిన్న కంది పప్పు	95—96
28. మినపప్పు	103—104
29. పెసరపప్పు	116—119
30. శనగపప్పు	
31. సిరిశనగపప్పు	78— 80
32. అలసపప్పు	
33. ధనియాలు	225—240
34. ఇలాతికాయ	110—120

వెండి మార్కెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 23 : సమ్ముద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం, సరుకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాద్, పోస్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 372—00
2. వెండి 10 గ్రాములకు రు 3—80

మద్రాస్ మార్కెట్

వెండి ధరల

మద్రాసు, ఫిబ్రవరి 23

వెండి కిలోగ్రాం	రు. 374—00
వెండి చిల్లర ధర 10 గ్రాములకు	రు 3—80

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100 కిలో గ్రాములకు	రు 335—00

వేరుశనగకాయలు

80 కిలోగ్రాముల కోడె పటాటి	రు. 131—00

ఆముదం

100 కిలో గ్రాములకు తిరువతూరు	రు 272—00

కొబ్బరినూనె

క్వలన్ ఎం. ఎస్	రు. 84—00
ఫ్రీహోల్డ్	రు. 83—50
రాజా	రు. 83—50

వేరుశెనగపిండి

72 కిలోగ్రాము బస్తా	రు 38—50

ఆహార సమస్య పరిష్కారానికి తొమ్మిది అంశాల పథకం

ఫార్వర్డ్ బ్లాకుచే ప్రభుత్వానికి సూచన

కలకత్తా, ఫిబ్రవరి 23 :

ఆహార సమస్యను పరిష్కరించడానికి, కేంద్ర ప్రభుత్వం తొమ్మిది సూత్రాల పథకం మొకదానిని అనుసరించాలని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ తొమ్మిదవ సమావేశం ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

భూస్వామ్య వ్యవస్థను అంతమొందించటం, లక్ష భూస్వామ్య వ్యవస్థను అంతమొందించటం, భూములు లేనివారికి భూములు పంపిణీ చేయటం జరిపించటం, రైతులకు చాలినంత ఉదారమైన సహాయం చేయడం అఖిల భారత స్థాయిలో ప్రభుత్వవాణిజ్యం ఆహార ధాన్యాల నిమిత్తం ప్రవేశపెట్టడం, శాసనబద్ధమైన రేషనింగ్, గ్రామీణ ప్రాంతాలలో చౌక ధరల దుకాణాలను ఏర్పాటుచేయడం మొదలైనవి ఆ తొమ్మిది సూత్రాలు.

ప్రతినిధుల సమావేశంలో చేసిన పరిశీలనలో యిది ఒకటి.

ప్రజలు కేరళ, పశ్చిమ బెంగాల్‌లో పని లనూరు ఆందోళన కూడా చేయాలని, ప్రభుత్వం ప్రజా సంక్షేమమైన యీ ఆహార విధానాన్ని మినాడేలా చెయాలని ఒక తీర్మానం పేర్కొన్నది.

అత్యవసర పరిస్థితిని దాన్కొంటూ ఒప్పుకుంటే దృష్ట్యా సత్వరమవుతుంది పని పరిశోధన తీర్మానంలో పేర్కొన్నారు. దేశ రక్షణ నిధులకు చిట్టం కేటాయించి పరిపాలన సాగిస్తున్న పార్టీ యొక్క స్వప్రయోజనాలకే వినియోగిస్తున్నది కనుక దాని ఎత్తి వేయాలని, ఈ చర్యం ప్రజల సర్వతోముఖ క్షేమం కోసం పార్టీ సభ్యులు శ్రీ భోలాచ్టర్జీ నిడుదల చేయాలని వారు తీర్మానించారు.

మూడురోజుల పాటు జరిగిన ఈ సభలకు నేతృత్వం వహించిన పార్టీ సెక్రటరీ శ్రీ సి. పి. శాయి. పార్టీ సెక్రటరీ శ్రీ సి. పి. మాకియా (ఎం. ఎల్. ఎ.) ఈ సభకు అధ్యక్షత వహించారు.

ఇతర పార్టీలతో కలిసి, 1967 ఎన్నికలలో కాంగ్రెసును గద్దె దింపివేయడానికే తమ పార్టీ నిర్ణయించుకున్నదని పార్టి ప్రధాన కార్యదర్శి శ్రీ సోల్‌దుతేకర్ అన్నారు.

నేతాజీ సజీవుడే

నేతాజీ అన్న అయిన శ్రీ సురేష్‌చంద్ర బోస్ నేతాజీ యింకా బ్రతికే వున్నారన్నారు. అయన విమాన ప్రమాదంలో మరణించలేదు. సరియైన సమయ మాసన్నమైనప్పుడు ఆయన భారత్‌కు వస్తారని ఆయన అన్నారు.

క్షుధార్తి అయిన భారత్‌కు సహాయం

పోప్‌పాల్ విజ్ఞప్తి

వాటికన్, ఫిబ్రవరి 20: క్షుద్బాధపీడితమైన భారత దేశానికి ఎవరు సహాయం చేస్తారో వారికి భగవంతుడు మేలు చేస్తాడు అని పోప్‌పాల్ ఇవాళ సెంట్ పీటర్స్‌స్క్వేర్‌లో సమావేశమైన జనసమూహాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ చెప్పారు. తన ఉపన్యాసంలోని గడ్డకట్టుకుండే పోప్ ఈ విధంగా చేశారు.

మంచికీ, మానవ సౌకర్యానికీ, ధర్మకార్యానికి వినియోగపడే శక్తివల్ల ఎలాంటి అద్భుత ఫలితాలు సంభవించవో మనకు తెలుసు అని ఆయన అన్నారు.

గౌరీ ప్రొడక్షన్స్

COMING UP!

hakoba PAGEANT

A Fashion Show featuring the latest creations in HAKOBA embroidered fabrics

CONNEMARA HOTEL - 26, 27 February
SAFFIRE THEATRE - 28 February

Invitees! Please fill in and post us your reply cards immediately to enable us to send you your admission cards to the Fashion Show.

FANCY CORPORATION LIMITED
Manufacturers of hakoba embroidered fabrics
16, Apollo Street, Bombay 1.

RB/FC/E/139

Printed and Published for Nageswar Rao Estates (Private) Ltd by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada 2. Editor: Sambhu Prasad. Phone: Vijayawada 2667 / 2660